


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 10 ఫిబ్రవరి 2026 | 15 పేజీలు




# షూ..గప్ చుప్

- మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి తెర
- చివరి రోజు హోరాహోరీ ర్యాలీలు
- 24 గంటల ముందే ప్రచారం ముగింపు
- ప్రలోభాలకు రంగం సిద్ధం



సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో

ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్పొరేషన్ మున్సిపాలిటీలలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారం చివరి రోజు తీవ్ర ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది. ప్రధాన రాజకీయ పార్టీలు వందలాది మంది కార్యకర్తలతో భారీ ర్యాలీలు, గడపగడప ప్రచారాలతో పట్టణాన్ని హోరెత్తించాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు వివిధ వార్డుల్లో అభ్యర్థులు ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేశారు. ఎన్నికల నియమావళి ప్రకారం పోలింగ్‌కు 24 గంటల ముందు ప్రచారం ముగియడంతో, చివరి నిమిషం వరకు ప్రచార జోరు కొనసాగింది. ప్రచారం ముగిసిన వెంటనే పట్టణంలో 'షూ... గప్ చుప్' వాతావరణం నెలకొంది. 2లో

రామగుండంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రాజెక్టులు తీసుకువస్తే..

## నాడు బీఆర్ఎస్, నేడు కాంగ్రెస్ నాయకులు దోచుకుంటున్నారు



- సింగరేణి సంస్థను ఆర్థిక సంక్షోభంలోకి నెట్టింది ఆ రెండు పార్టీలే
- కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి

సూర్య-గోదావరిఖని: 2లో

సేవ్ తెలంగాణ..

## ఓట్ ఫర్ బీజేపీ

- కాంగ్రెస్‌కు మున్సిపల్ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలి
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

2లో

సూర్య కరీంనగర్ ప్రతినిధి



కాంగ్రెస్ పార్టీకి ఓటేయండి

## అభివృద్ధికి సహకరించండి..



- రాష్ట్ర ఐటీ శాఖ,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు
- ఈ ప్రాంతం మరో రాయలసీమ కావొద్దు
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే పిట్ట బెదిరింపులకు భయపడం

2లో

సూర్య జమ్మికుంట




# షూ... గప్ చుప్



**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో**

ఇప్పటివరకు ఊరంతా మారుమోగిన మైక్‌సెట్‌లు, ర్యాలీలు ఒక్కసారిగా ఆగిపోవడంతో ఎన్నికల అసలు పోరు పోలింగ్ బూత్‌ల వద్దకు చేరుకుంది. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ బుధవారం (11-02-2026) నిర్వహించను న్నట్లు ఎన్నికల అధికారులు ఇప్పటికే ప్రకటిం చారు. పోలింగ్ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసుకుని సిబ్బందిని నియమిం చారు. సున్నిత ప్రాంతాల్లో భద్రతా బందోబస్తు కట్టుదిట్టం చేయడానికి పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ప్రచారం ముగిసిన అనంతరం అభ్యర్థులు తమ తమ వ్యూహాలను మార్చుకుని ఓటర్లను ఆకర్షించే ప్రయత్నాల్లో నిమగ్నమయ్యారు. పార్టీ శ్రేణులు ఓటర్లను పోలింగ్ రోజున బూత్‌లకు తరలించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటివరకు హోరాహోరీగా సాగిన ఎన్నికల ప్రచారం ముగియడంతో ఓటర్ల తీర్పు ఏమిటనే ఉత్కంఠ పట్టణంలో నెలకొంది. పోలింగ్ అనంతరం ఎవరు పైచేయి సాధిస్తారన్న దానిపై రాజకీయ వర్గాల్లో చర్చలు జోరుగా కొనసాగుతున్నాయి. ఎన్నికల ఫలితాలు వెలువడే వరకు అభ్యర్థులు, పార్టీ నాయకులు ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు.

## మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో

# 163 BNSS సెక్షన్ అమలు

### - కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌస్ ఆలం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



నగరంలో మరియు జిల్లాలోని పలు మున్సిపాలిటీలలో ఈ నెల 11వ తేదీన జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్ మరియు మున్సిపల్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 163 దీఛీూా సెక్షన్ (గతంలో 144 సెక్షన్) విధిస్తూ కమిషనర్ ఆఫ్ పోలీస్ గౌస్ ఆలం, ఐ.పి.ఎస్. ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం పైన పేర్కొన్న ప్రాంతాల్లో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమిగూడటంపై నిషేధం విధించడమైనది. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్, చొప్పదండి, హుజూరాబాద్ జమ్మికుంట మున్సిపాలిటీల పరిధిలో ఈ ఉత్తర్వులు వర్తిస్తాయి. ఫిబ్రవరి 10వ తేదీ ఉదయం 06:00 గంటల నుండి 12వ తేదీ ఉదయం 06:00 గంటల వరకు ఈ నిబంధనలు అమల్లో ఉంటాయి. ఏదైనా చట్టబద్ధమైన సమావేశాలు లేదా కార్యక్రమాలు నిర్వహించాల్సి వస్తే, సంబంధిత అధికారుల నుండి ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. ఎన్నికల ప్రక్రియకు ఎలాంటి ఆటంకం కలగకుండా, శాంతిభద్రతలను కాపాడేందుకు ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరించాలని కమీషనర్ విజ్ఞప్తి చేశారు. ఈ ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ప్రజా శాంతిని కాపాడటం మరియు స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణే ఈ ఉత్తర్వుల ముఖ్య ఉద్దేశ్యం అని సీపీ పేర్కొన్నారు.

## రామగుండంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రాజెక్టులు తీసుకువస్తే..

# నాడు బీఆర్ఎస్, నేడు కాంగ్రెస్ నాయకులు దోచుకుంటున్నారు

**సూర్య-గోదావరిఖని:**

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని యువతకు ఉపాధి అవకాశాలతో పాటు భారతదేశపు మాంచెస్టర్‌గా పరిగణించేలా పరిగణించేలా నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎరువుల ఫ్యాక్టరీ, పవర్ ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తే నాడు బీఆర్ఎస్, నేటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి చెందిన ప్రజాప్రతినిధులు ఆ పరిశ్రమలపై పడి దోచుకుంటున్నారని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి ఆరోపించారు. ఈ మేరకు పురపాలక ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ గత 12 ఏళ్ల బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో తెలంగాణలోని అన్ని సామాజిక వర్గాలు ఏ రకంగా మోసపోయారో వివరించారు. సింగరేణి సంస్థను కేసీఆర్ కుటుంబం బీఆర్ఎస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా మార్చుకొని ఎన్నిరకాలుగా దోచుకుందో చెప్పుకొచ్చారు. ఇవాళ కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు రూ.50 వేల కోట్లకుపైగా సింగరేణికి బాకీ పడి సంస్థను ఆర్థికంగా దెబ్బతీశారని ఆరోపించారు. 6 హామీల పేరుతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి.. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఏరకంగా వెన్నుపోటు పొడిచాడో తెలిపారు. రామగుండంలో రూ.6 వేల కోట్లతో ఎరువుల కర్మాగారం పునరుద్ధరణ, రూ.11 వేల కోట్లతో ఎన్టీపిసి ఆధ్వర్యంలో విద్యుత్ ప్లాంట్, అమృత్ పథకం కింద మోడీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను కిషన్ రెడ్డి గుర్తు చేశాను. రామగుండం అభివృద్ధికి కాంగెస్ ప్రభుత్వం ఏం చేసిందో చెప్పాలని సవాలు విసిరారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ కుటుంబ పాలన, కాంగ్రెస్ అవినీతి పాలనకు పాతరేసి మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశాను. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని ప్రజలు గెలిపిస్తే ప్రధాని మోడీ సహకారంతో తెలంగాణ అభివృద్ధికి అవసరమైన నిధులు తీసుకొచ్చే బాధ్యతను తాను తీసుకుంటానని స్పష్టం చేశారు. హిందువుల మనోభావాలను దెబ్బ తీసే విధంగా హిందువుల గుళ్లను కూల్చివేయడం పట్ల ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రామగుండం లో రౌడీయిజం, గుండాయిజం, కాంట్రాక్టర్ల పేరిట వేల కోట్ల రూపాయల దోపిడి కి చరమగీతం పాడాలంటే కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి బల్మూరి వనిత, ఎస్.కుమార్, ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్, కందుల సంధ్యారాణి, సోమారపు లావణ్య తో పాటు బిజెపి పార్టీకి చెందిన ముఖ్య నాయకులు, అభిమానులు, మద్దతుదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సేవ్ తెలంగాణ.. ఓట్ ఫర్ బీజేపీ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



రాబోయే మున్సిపల్, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలిచ్చే తీర్పు కాంగ్రెస్ అవినీతి, అరాచక పాలనకు గట్టి గుణపాఠంగా మారాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం కరీంనగర్‌లో మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన ప్రజలకు కీలక విజ్ఞప్తి చేశారు. "సేవ్ తెలంగాణ.. ఓట్ ఫర్ బీజేపీ" అనే నినాదంతో ప్రజలు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి రాష్ట్రాన్ని తప్పుదోవ పట్టిస్తున్న శక్తులకు చెంపపెట్టు ఇవ్వాలని పిలుపునిచ్చారు. అడ్డగోలు హామీలు, మోసపూరిత రాజకీయాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని ఈ ఎన్నికల్లో నిలదీయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తమ పాలనలో చేసిన అభివృద్ధి గురించి గానీ, గెలిస్తే చేయబోయే పనులపై గానీ స్పష్టత ఇవ్వలేదని విమర్శించారు. బదులుగా తిట్ల దండకాలు, తప్పుడు ప్రచారాలు, కుమ్మక్కు రాజకీయాలతో ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. బీజేపీ మాత్రమే స్పష్టమైన ఎజెండాతో, పక్కా అభివృద్ధి కార్యాచరణతో ప్రజల ముందుకు వచ్చిందని బండి సంజయ్ స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే రాష్ట్రంలో కార్పొరేషన్‌లు, మున్సిపాలిటీల్లో కొంతమేరైనా అభివృద్ధి జరుగుతోందని తెలిపారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో మున్సిపాలిటీలకు నయాపైసా కూడా ఇవ్వలేదని విమర్శించారు. "కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చే బాధ్యత నాది. కరీంనగర్ కార్పొరేషన్ సహా మున్సిపాలి టీలను అభివృద్ధి చేసే బాధ్యత బీజేపీదే" అని ఆయన పేర్కొన్నారు. ప్రజలు మరోసారి పొరపాటు చేస్తే ఐదేళ్లపాటు నరకయాతన తప్పదని హెచ్చరించారు. ప్రజలారా.. ఇప్పుడు మీ ముందున్న మార్గం ఒక్కటే అని ఆయన అన్నారు. అవినీతిలో మునిగిన కాంగ్రెస్ పార్టీకి బలమైన హెచ్చరిక ఇవ్వాలి. తెలంగాణను దోచుకుతిన్న బీఆర్ఎస్ పార్టీ మళ్లీ మొలవకుండా బొందపెట్టాలి. నిజమైన అభివృద్ధి, అవినీతి రహిత పాలన కావాలంటే కమలం గుర్తుకు ఓటు వేసి భారతీయ జనతా పార్టీని గెలిపించాలని కోరారు. చివరిగా మరోసారి "సేవ్ తెలంగాణ.. ఓట్ ఫర్ బీజేపీ" అంటూ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ పార్టీకి ఓటేయండిఅభివృద్ధికి సహకరించండి..

**సూర్య జమ్మికుంట**



కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాలకు అండగా ఉంటూ ముందుకు వెళ్తున్నామని ఇప్పుడు నేతన్నలకు కూడా అండగా ఉంటామని రాష్ట్ర ఐటీ శాఖ,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో హుజురాబాద్ ఇంచార్జి వొడితల ప్రణవ్,జమ్మికుంట మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి సిఎన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పబ్లిక్ మీటింగ్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తొలిసారి ఎమ్మెల్యే అయినప్పటి నుండి ఈ ప్రాంతంతో మంచి సంబంధాలు ఉన్నాయని,గతంలో అనేక సమస్యల మీద ఇదే గాంధీ చౌరస్తాలో ధర్నాలు నిర్వహించామని, అందులో కొన్ని ఇప్పుడు సంక్షేమ పథకాలుగా పురుడుపోసుకొని ప్రజలకు అందిస్తున్నామని,పదేళ్ల పాటు అరాచక దోపిడీ పాలనను బీఆర్ఎస్ నాయకులు కొనసాగించారని,దానికి విరుద్ధంగా సంక్షేమ పాలనను రాష్ట్ర ప్రజలకు అందిస్తున్నామని అన్నారు. హుజూరాబాద్ ప్రాంతం మరో రాయలసీమ కావొద్దని,సెంటిమెంట్ తో మరోసారి మోసపోవద్దని ప్రజలను కోరారు. ఎమ్మెల్యేగా గెలిచిన కౌశిక్ రెడ్డి టీవీలు,ఫోన్ లో తప్ప ప్రజలకు అందుబాటులో ఉండడని అతని వల్ల ఏం ఉపయోగంలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే ముఖ్యమంత్రితో మాట్లాడి ప్రణవ్ నాయకత్వంలో ఈ ప్రాంతానికి అధిక నిధులు కేటాయిస్తామని,ఆ బాధ్యత తాను తీసుకుంటానని,హుజురాబాద్ లో బెదిరింపు రాజకీయాలకు పాల్పడితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. వ్యాపారస్థులకు,నేతన్నలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పత్తి కృష్ణారెడ్డి,ఆరుకాల వీరేశలింగం,సాయిని రవి, సారంగపాణి, పొనగంటి మల్లయ్య, పట్టణ,మండల అధ్యక్షులు,మహిళా అధ్యక్షురాల్లు,30 వార్డులనుండి పోటీ చేసే అభ్యర్థులు,సీనియర్ నాయకులు,మైనారిటీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శాతవాహనలో లా పరీక్షా కేంద్రాల తనిఖీ

**సూర్య కరీంనగర్**




శాతవాహన విశ్వవిద్యాలయంలో జరుగుతున్న ఎల్. ఎల్. బి మొదటి సెమిస్టర్ పరీక్షలు మధ్యాన్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నడుస్తుండగా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య యు. సతీష్ కుమార్ ఆకస్మిక తనిఖీలో భాగంగా ఆర్ట్స్, సైన్స్ కామర్స్ కళాశాలలను సందర్శించి పరీక్షలు నడుస్తున్న తీరును పరిశీలించారు. ఈ తనిఖీలలో ఇద్దరు విద్యార్థులు మాల్ ప్రాక్టీస్ లో పట్టుబడ్డారని విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి డా. డి.సురేష్ కుమార్ తెలిపారు.

# "మీరే నా బలం... మీరే నా బలగం"

**- వార్డు అభివృద్ధి నా లక్ష్యం - బిజెపి 16 వార్డు అభ్యర్థి గజ్జల జగన్**

**సూర్య సిరిసిల్ల**







సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 16వ వార్డ్ బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి గజ్జల జగన్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కమలం పువ్వు గుర్తుతో ఓటర్లను కలుస్తూ తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. మీకు అందుబాటులో మీ కళ్ళముందే ఎదిగిన బిడ్డగా, మీ సేవకు ముందుకు వచ్చాను. 16వ డివిజన్‌ను మరింత అభివృద్ధి చేసుకునేందుకు అవకాశం ఇవ్వండి అంటూ ఓటర్లను ఆప్యాయంగా అభ్యర్థించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ ప్రజల సేవే తన ప్రధాన లక్ష్యం అని తెలిపారు. "మీరే నా బలం... మీరే నా బలగం" మీ ఆశీర్వాదంతో గెలిచి వార్డు అభివృద్ధికి అంకితం అవుతానని పేర్కొన్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చొరవతో కేంద్ర ప్రభుత్వాన్ని నుంచి వచ్చిన నిధుల ద్వారానే సిరిసిల్ల పట్టణం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. కేంద్ర నిధులను తీసుకొని వచ్చి మురికి కాలువల సమస్య, మంచినీటి కొరత, రోడ్ల దుస్థితి వంటి ప్రధాన సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.అలాగే సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా కృషి చేస్తానని తెలిపారు. వార్డు అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు బిజెపిని, కమలం పువ్వు గుర్తును ఆదరించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. ఈ నెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో బిజెపి కమలం గుర్తుకు ఓటు వేసి నన్ను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని గజ్జల జగన్‌కు మద్దతు ప్రకటించారు.







# గెలుపు తీరాలకు చేరువలో
# 22వ వార్డు అభ్యర్థి లైశెట్టి లావణ్య సంతోష్

**సూర్య వేములవాడ**




వేములవాడ మున్సిపల్ ఎన్నికల వేడి రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో 22వ వార్డులో బరిలో నిలిచిన బిఆర్ఎస్ అభ్యర్థి లైశెట్టి లావణ్య సంతోష్ ప్రచారంలో వేగంగా దూసుకుపోతున్నారు. ఇంటింటి ప్రచారం, వీధి సమావేశాలు, ప్రజలతో నేరుగా మమేకమవుతూ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వింటూ తాను కౌన్సిలర్గా గెలిపిస్తే పరిష్కారానికి కట్టుబడి ఉంటానని హామీ ఇస్తున్నారు. లావణ్య సంతోష్ ప్రచారానికి వార్డు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుంది, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రచారంలో పాల్గొనడం ద్వారా మద్దతు ప్రకటిస్తున్నారు. ఈ సందర్భంగా లావణ్య సంతోష్ మాట్లాడుతూ 22వ వార్డు అభివృద్ధి నా ఏకైక లక్ష్యం అని, మాటలకే పరిమితం కాకుండా పనుల ద్వారా ప్రజల నమ్మకాన్ని నిలబె డతానని, ప్రతి సమస్యకు పరిష్కారం చూపే కౌన్సిలర్‌గా నిలుస్తాను అని ధీమా వ్యక్తం చేశారు. 22వ వార్డు ప్రజలు ఈ నెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు ఈ ప్రచారంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

**కారు గుర్తుకే ఓటెయ్యండి ... లైశెట్టి లావణ్య సంతోష్‌ని గెలిపించండి ...**

# పోలింగ్ రోజున పబ్లిక్ హాలిడే

**- ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల్లో ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన ఆయా కేంద్రాల్లో ముందు రోజు ఈ నెల 10వ తేదీన మంగళవారం, అలాగే పోలింగ్ రోజున 11వ తేదీన బుధవారం సెలవులు ప్రకటించినట్లు ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ తెలిపారు.ఈ నెల 11వ తేదీన బుధవారం రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ నిర్వహించే కేంద్రాల్లో ముందు రోజు అలాగే పోలింగ్ రోజు జిల్లాలోని విద్యా సంస్థలు, పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన కార్యాలయాలకు స్థానిక సెలవులు ఉంటాయని పేర్కొన్నారు. చట్ట ప్రకారం ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, కార్పొరేషన్లు, సంస్థల ఉద్యోగులు, సిబ్బంది ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ రోజున ఈ నెల 11వ తేదీన సెలవు వర్తిస్తుందని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు.

# డబుల్ బెడ్ రూంలు పూర్తి చేయాలి

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**- హౌసింగ్, ఇరిగేషన్, ఆర్ అండ్ బీ, పీఆర్ శాఖల అధికారులతో సమీక్ష**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



జిల్లాలో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూంలను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదా యంలో హౌసింగ్, ఇరిగేషన్, ఆర్ అండ్ బీ, పీఆర్ శాఖల అధికారులతో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.వేములవాడ, కొండాపూర్, మద్దికుంట, బద్దెనపల్లి, తంగళ్ళపల్లిలో డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలు కొనసాగుతుండగా వాటిపై సమీక్షించారు. ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయో ఆరా తీశారు. ఆయా ఇండ్ల పనులను గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో చేపట్టి.. త్వరితగతిన పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. కార్యక్రమంలో హౌసింగ్ డీఈ సాజిద్, ఆర్ అండ్ బీ ఈఈ నరసింహాచారి, డీఈ శాంతయ్య, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిశోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక అవగాహన పెంపొందించాలి

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ - ఆర్థిక అక్షరాస్యత పోస్టర్ల ఆవిష్కరణ**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత వారం సందర్భంగా రూపొందించిన అవగాహన పోస్టర్లను జిల్లా సంప్రదింపుల కమిటీ (డీసీసీ) సభ్యుల సమక్షంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జనాభాలోని వివిధ వర్గాలలో ఆర్థిక అవగాహనను పెంపొందించే లక్ష్యంతో ఆర్బీఐ ఆర్థిక అక్షరాస్యత వారాన్ని అమలు చేస్తుందని వివరించారు. ఈ నెల 09 వ తేదీ నుంచి 13వ తేదీ వరకు లికేవైసీ – సురక్షిత బ్యాంకింగ్‌కు మీ మొదటి అడుగులి అనే థీమ్‌తో పాటించాలని ప్రతిపాదించారని తెలిపారు. నో యువర్ కస్టమర్ (కేవైసీ), సెంట్రల్ కేవైసీ రిజిస్ట్రీ (సీకేవైసీ,కేవైసీ సంబంధిత మోసాలు, మనీ మ్యూలింగ్‌కు వ్యతిరేకంగా జాగ్రత్తలతో సహా, ఖాతా క్రమశిక్షణను పాటించడం, ప్రజలలో అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఎల్‌డీఎం) సమన్వయంతో జిల్లాస్థాయిలో అనేక ప్రచార కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.ఆర్బీఐ, బ్యాంకులు ఎప్పుడూ మెయిల్‌లు, ఎస్ఎంఎస్ లు పంపదు లేదా బ్యాంక్ ఖాతా వివరాలు, పాస్‌వర్డ్‌లు మొదలైన వ్యక్తిగత సమాచారాన్ని అడిగే కాల్‌లు చేయదని స్పష్టం చేశారు. వివిధ సోషల్ మీడియాల ద్వారా మొబైల్ ఫోన్లకు వచ్చే ఆఫర్లు, లింకులు, ఫోన్లకు స్పందించ వద్దని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున రావు, వివిధ బ్యాంకుల మేనేజర్లు తదితరులు ఉన్నారు.

# వైభవంగా మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో సోమవారం యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. స్వామివారి కల్యాణ మహోత్సవంలో మాజీ జడ్పీటిసి శ్రీకుమార్, మాజీ ఎంపిపి ఎదురుగట్ల చంద్రయ్య గౌడ్, సర్పంచ్ బాలాజీ,ఉప సర్పంచ్ శ్రీనివాస్,పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం పటాలు ఏర్పాటు చేసి అగ్నిగుండాలపై ఒగ్గు కళాకారుల,శివసత్తుల నృత్యాలతో అక్కడి వాతావరణమంతా భక్తితో నిండిపోయింది.వైభవంగా కొనసాగిన మల్లన్న కళ్యాణానికి భక్తులు భారీగా చేరుకొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఆ తర్వాత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ధర్మారం చుట్టుపక్కల గ్రామాల్లోని వందలాది మంది పాల్గొన్నారు.ఈ వేడుకలో యాదవ సంఘం నాయకులు, కులస్తులు, గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు.



# ఎంపిడివోకు సమ్మె నోటీసు అందజేసిన పంచాయతీ కార్మికులు

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతి రేక విధానాలను నిరసిస్తూ, ఫిబ్రవరి 12న చేపట్టబోయే దేశ వ్యాప్త సమ్మెకు మద్దతుగా వీర్నపల్లి గ్రామ పంచాయతీ కార్మిక సంఘం సిద్ధమైంది. సోమవారం మండల కేంద్రంలో ఎంపీడీఓ శ్రీలేఖ సమ్మె నోటీసును అందజేశారు. వీరికి మద్దతుగా ప్రజాసంఘాల నాయకుడు మల్లారపు అరుణ్ కుమార్ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా కార్మిక సంఘం మండల అధ్యక్షులు నర్సయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త విధానాల వల్ల కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో కమల్, శీను, నరేష్,గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# ఓటు మీ వంతు... అభివృద్ధి నా వంతు...

## - 17వ అవార్డు కాంగ్రెస్ అభ్యర్థి మైలారం లింబాద్రి - నీరాజనం పడుతున్న జనం

**సూర్య మెట్‌పల్లి**



ఓటు వేయడమే మీ వంతు అభివృద్ధి చేయడం నా వంతు. ఆశీర్వదించి ఓటు వేస్తే ఎన్నికల్లో గెలిచి అండగా నిలుస్తానని హామీ ఇస్తూ దూసుకుపోతున్నాడు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 17వ వార్డు అభ్యర్థి మైలారపు లింబాద్రి. సోమవారం 17వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించగా ప్రజలు ఆయనకు నీరాజనం పలికారు. ఈ సందర్భంగా మైలారపు లింబాద్రి ప్రజలతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నదని తనను ఈ ఎన్నికల్లో కౌన్సిలర్‌గా గెలిపిస్తే ప్రభుత్వ నిధులతో వార్డుతో పాటు పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. ప్రజల సమస్యలు తెలిసినవాడిని, ప్రతి సమస్య పరిష్కారంలో





అవగాహన ఉన్నవాడిని అని 17 వార్డు అభివృద్ధికి అండగా నిలచి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# ధర్మపురి అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీకే ఓటెయ్యండి

## - 11వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి జక్కు పద్మ-రవి

**సూర్య ధర్మపురి**



ధర్మపురి మున్సిపల్ పరిధిలో వార్డులలో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీకే ఓటేయాలని 11వ వార్డు అభ్యర్థి జక్కు పద్మ రవిలు ఓటర్లను అభ్యర్థించారు. ఈ నెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో 11వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను మరొకసారి ఆదరించి గెలిపిస్తే వార్డును అభివృద్ధి చేసి చూపిస్తానని వార్డు ప్రజలను కోరారు. సోమవారం ధర్మపురి 11వ వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహించి గత ఐదు సంవత్సరాలలో తాము చేసిన అభివృద్ధి పనులను ఓటర్లకు వివరించారు. మరొక్కసారి కౌన్సిలర్ గా అవకాశం ఇస్తే వార్డును ఇంకా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. హస్తం గుర్తుపై ఓటు వేసి తనను, కాంగ్రెస్ పార్టీని గెలిపించాల్సిందిగా కోరారు. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో ఐదేళ్ల కాలంలో దశల వారీగా వార్డును అభివృద్ధి చేసే దిశగా కృషి చేస్తామని ఓటర్లకు భరోసా ఇచ్చారు.

**... హస్తం గుర్తుకే ఓటెయ్యండి.... జక్కు పద్మ-రవిని గెలిపించండి....**

# ఆశీర్వదించి గెలిపించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా..

## - 14వ వార్డు కౌన్సిలర్ స్వతంత్ర అభ్యర్థి చిలువేరి (మొలుగూరి) శృతి-మనోజ్

**సూర్య ధర్మపురి**






ఆశీర్వదించి గెలిపించండి వార్డును అభివృద్ధి చేసి చూపిస్తానని చిలువేరి (మొలుగూరి) శృతి-మనోజ్ లు అన్నారు. ఈ నెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో ధర్మపురి 14వ వార్డు నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న తను వార్డు అభివృద్ధికై అహర్నిశలు కృషి చేస్తూ ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఓట్లను అభ్యర్థించారు. సోమవారం వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహించిన వారు కౌన్సిలర్ గా ఒకసారి అవకాశం ఇవ్వాలని ఫుట్ బాల్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాల్సిందిగా కోరారు. ఐదేళ్ల కాలంలో దశల వారీగా వార్డును అభివృద్ధి చేసి చూపిస్తానని ఓటర్లకు భరోసా ఇచ్చారు.

**... ఫుట్ బాల్ గుర్తుకే ఓటెయ్యండి....చిలువేరి (మొలుగూరి) శృతి-మనోజ్‌ను గెలిపించండి....**

# డాక్టరేట్, ఇంటర్నేషనల్ అవార్డుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

- రాష్ట్ర కోఆర్డినేటర్ డా.కాయితి శంకర్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



లూసియానా యూనివర్సిటీ (అమెరికా)2026 సంవత్సరంకుగాను సమాజంలో వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన వారికి గౌరవ డాక్టరేట్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ అవార్డు జనరల్ అవార్డులు అందించనున్నారు.ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు లూసియానా యూనివర్సిటీ (అమెరికా) అవార్డుల సెలక్షన్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ కాయితి శంకర్ ప్రకటనలో తెలిపారు.ఈ అవార్డులను దేశ రాజధాని ఢిల్లీలో మార్చి 8వ తేదిన ఇవ్వనున్నట్లు తెలిపారు.ఆసక్తి గల వారు 9491322556 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

# ఆదరించండి... అభివృద్ధి చేసి చూపిస్తా...

## - 10వ వార్డు కౌన్సిలర్ స్వతంత్ర అభ్యర్థి వోడ్నాల మదన్ కుమార్

**సూర్య ధర్మపురి**






ఈ నెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో 10 వార్డ్ కౌన్సిలర్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ఆదరించి గెలిపిస్తే వార్డును అభివృద్ధి చేసి చూపిస్తానని 10వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి వోడ్నాల మదన్ కుమార్ వార్డు ప్రజలను అభ్యర్థించారు. సోమవారం ధర్మపురి పదవ వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహించిన మదన్ కుమార్ కౌన్సిలర్గా ఒకసారి అవకాశం ఇవ్వాలని ఆపిల్ గుర్తు పై ఓటు వేసి తనను గెలిపించాల్సిందిగా వార్డు ప్రజలను అభ్య ర్థించారు. తనను ఒకసారి ఆదరించి కౌన్సిలర్‌గా అవకాశం కల్పించాలని కోరారు. ఐదేళ్ల కాలంలో దశల వారీగా వార్డును అభివృద్ధి చేసి చూపిస్తానని ఓటర్లను కోరారు.

**...ఆపిల్ గుర్తుకే ఓటెయ్యండి.... వోడ్నాల మదన్ కుమార్‌ను గెలిపించండి....**

# ప్రచారంలో మునుముందుకు దూసుకుపోతున్న ఖాజా అజీమ్

## - ఆలోచించండి అభివృద్ధికి ఓటు వేయండి

**సూర్య మెట్‌పల్లి**





మెట్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని 21 వ వార్డులో స్వతంత్ర అభ్యర్థి ఖాజా అజీమ్ ప్రచారంలో ముందుకు దూసుకుపోతున్నారు.ఆలోచించండి చదువుకున్నవాడిని సమస్యల పట్ల అవగాహన కలిగిన వాడిని ఒక్కసారి అవకాశం ఇచ్చి మీ సేవకుడిగా (కౌన్సిలర్) ఎన్నుకోండి అంటూ ప్రచారం చేస్తున్నారు. ఏ సమస్య వచ్చినా క్షణంలో మీ ముందుకు ఉంటానని ఇతర రాజకీయ నాయకుల వలె ఇండ్ల చుట్టూ తిప్పుకొనని మీ సమస్యకు నేనే పరిష్కారం చూపుతానని ఓటర్లకు వివరిస్తున్నారు. వందల మంది కార్యకర్తలు వెంట రాకున్న మనోధైర్యంతో నలుగురైదుగురు కార్యకర్తలతోనే ప్రచారంలో దూసుకుపోతూన్నారు. వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరిని కలుస్తూ తన (కప్పు సాసర్) గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. కులమతాలకు అతీతంగా అక్కాచెల్లి అంటూ ప్రేమ పూర్వకమైన పలకరింపులతో ప్రచారంలో ముందడుగువేస్తున్నారు. వీరి ప్రచారం జోరుని చూస్తే అధికార ప్రతిపక్ష పార్టీలను సైతం వెనక్కినట్టే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఎన్నికల నామినేషన్లను దాఖలు చేసిన నాటి నుండే ప్రచారానికి తెరలేపారు. ప్రచారంలో ఇప్పటివరకు ఒక్కొక్కఇంటికి పదిసార్లు వెళ్లి తమ కప్పు సాసర్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రతి ఒక్కరిని అభ్యర్థిస్తున్నట్లు ఖాజా అజీమ్ తెలిపారు. ప్రతి ఇంటికి వెళ్లి అమ్మ, బాపు, అక్క, చెల్లి, బావ అంటూ ఆప్యాయంగా పలకరిస్తూ ఓట్లను కప్పు సాసర్ గుర్తుపై వేసి గెలిపించాలని కోరుతున్నారు. మీ ఓటు నా గెలుపుకు నాంది మీసమస్యను నా సమస్యగా పరిష్కరించి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇస్తున్నాడు.

# గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

## - బాధితులకు సత్వర న్యాయం అందించాలి

**సూర్య జగిత్యాల**



ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 6 మంది అర్జీదారులతో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

# జగిత్యాల పట్టణంలో సారంగాపూర్ నాయకుల ప్రచారం

**సూర్య సారంగాపూర్**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని జగిత్యాల మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సారంగాపూర్ మండలంలోని బిఆర్ఎస్ నాయకులు సోమవారం జగిత్యాల పట్ట ణంలోని తొమ్మిదవ వార్డ్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గడ్డం మౌనిక లక్ష్మీపతికి మద్ద తుగా వాడవాడల తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అనంతుల గంగారెడ్డి, జగిత్యాల జిల్లా ఎస్సీ ఎస్టి అట్రాసిటీ కమిటీ మాజీ సభ్యులు ఎండబెట్ల ప్రసాద్ లతోపాటు పలువురు సారంగాపూర్ మండల్ నాయకులు 9వ వార్డులో ఇంటింటా తిరుగుతూ కారు గుర్తుపై ఓటేసి గడ్డం మౌనికను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

పెద్దపల్లి

మంగళవారం 10 ఫిబ్రవరి 2026 5


## 23వ వార్డులో 'శ్రీమాన్' ప్రచార పర్వం

- ప్రజా మద్దతుతో ముందంజ

సూర్య పెద్దపల్లి ప్రతినిధి



పెద్దపల్లి మున్సిపల్ 23వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి తాడూరి శ్రీమాన్ నారాయణ తన ప్రచారాన్ని ముమ్మ రంగా సాగించి గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. తనదైన శైలిలో వ్యూహరచన చేస్తూ ప్రత్యర్థులను ఆశ్చర్యానికి గురిచేస్తున్నారు. కేవలం ప్రచారానికే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో ఓటర్ల నాడిని పట్టుకోవడంలో ఆయన సక్సెస్ అయ్యారని చెప్ప వచ్చు.రాజకీయాల్లో ఆరితేరిన శ్రీమాన్ నారాయణ, వార్డులోని సామాజిక సమీకరణాలను తనకు అనుకూలంగా మార్చుకోవడంలో సఫలమవుతున్నారు. ప్రత్యర్థులు ఊహించని విధంగా తటస్థ ఓటర్లను, యువతను ఆకర్షించేలా ఆయన వేస్తున్న ఎత్తుగడలు ప్రత్యర్థి వర్గాల్లో గుబులు రేపుతున్నాయి.వార్డు సర్వతోముఖాభివృద్ధికి కట్టుబడి ఉన్నానని తెలుపుతూ, ఓటర్ల మద్దతును కూడగడుతున్నారు.వార్డ్ లో ప్రతి గడప గడప ను పలకరిస్తూ ఓటు అభ్యర్థించారు. తన గెలుపు కోసం వార్డు మహిళలు,యువత స్వచ్ఛందంగా పాల్గొని ప్రచారం సాగిస్తుండటం చూస్తుంటే శ్రీమాన్ గెలుపు తథ్యం అని చర్చ జరుగుతుంది.రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ముఖ్యంగా పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, చేయూత పింఛన్లు, రుణమాఫీ వంటి అంశాలను ప్రజలకు వివరిస్తూ గెలిపించాలని కోరుతున్నారు. ప్రభుత్వం అందిస్తున్న నిధులతో వార్డును మోడల్ వార్డుగా తీర్చిదిద్దుతానని హామీ ఇస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు.23వ వార్డులో గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ మెజారిటీతో విజయం సాధించ బోతున్నానని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## డప్పు చప్పులతో కళాకారుల నడుమ

## గడ్డం భాగ్యలక్ష్మి తిరుపతి ఇంటింటి ప్రచారం

సూర్య యైటింక్లయిన్ కాలనీ



సోమవారం ఉదయం నిర్వహిం చిన ఇంటింటి ప్రచార కార్య క్రమం ప్రజల్లో విశేష ఉత్సా హాన్ని నింపింది. డప్పు చప్పు లతో కళాకారులు తమ కళా ప్రదర్శనలతో ప్రచారానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వారి నృత్యాలు, పాటలు, నినాదాలు ప్రజలను ఆకట్టుకొని కార్య క్రమానికి మరింత ఉత్సాహాన్ని తీసుకొచ్చాయి.ఈ ప్రచారంలో గడ్డం భాగ్యలక్ష్మి తిరుపతి, ఆకుల రాజిరెడ్డి, సత్తాయ నరెడ్డి, దుర్గాప్రసాద్, ప్రవీణ్ రెడ్డి, కొటరవిందర్ రెడ్డి, రామారావు, జావెద్, నిఖిల్ కాంతార, కృష్ణ రెడ్డి, శ్రీనివాస్ రావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమా లను వివరిం చారు.ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి ఆశయాలు, అవసరాలను తెలుసుకోవడం ద్వారా ఈ ప్రచారం మరింత ముందుకు సాగుతుంది. మహిళలు, యువత, పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతును ప్రక టించారు.ఈ కార్య క్రమం ద్వారా ప్రజల్లో విశ్వాసం మరింత బలపడగా, రానున్న ఎన్నికల్లో ఘన విజయం సాధి స్తామని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఇంటింటి ప్రచారం ప్రజాదరణతో విజయవంతంగా ముగిసింది.

## 52వ డివిజన్‌లో మారిన రాజకీయ సమీకరణలు

### - కేంద్ర మంత్రి రాకతో రాజేష్ కుమార్ శర్మ కు పెరిగిన గ్రాఫ్

సూర్య-గోదావరిఖని



రామగుండం మున్సిపల్ కార్పొ రేషన్ ఎన్నికల్లో 51 డివిజన్ నుంచి భారతీయ జనతా పార్టీ గుర్తు కమలం పువ్వు పై పోటీ చేస్తున్న రాజేష్ కుమార్ శర్మకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆశీస్సు లు తీసుకోవడంతో ఒక్కసారిగా ఆయనకు ప్రజా ఆదరణ తార స్థాయికి పెరిగింది. పురపాలక ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం తాజా రాజకీయ పరి ణామాలు, పార్టీ శ్రేణుల సమన్వ యం, క్షేత్రస్థాయిలో కనిపిస్తున్న స్పందనతో ఆయన ఎన్నికల గ్రాఫ్ గణనీయంగా పెరిగినట్లు రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ప్రచార సమయంలో రాజేష్ శర్మ చేపట్టిన ఇంటింటి ప్రచారం, అభివృద్ధి కేంద్రిత హామీలు, స్థానిక సమస్యలపై స్పష్టమైన వైఖరి, నిరుద్యోగ యువతకు, మహిళలకు ఉపాధి వంటి అంశాలు ప్రజల్లో ఆయన పట్ల మరింత విశ్వాసాన్ని పెంచినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా యువత, వ్యాపార వర్గాలు, మధ్యతరగతి ఓటర్ల నుంచి రాజేష్ కుమార్ శర్మ కు మంచి స్పందన లభిస్తోంది. ఇటీవల పార్టీ ముఖ్య నేతల మద్దతు, శ్రేణుల చురుకైన పాల్గొనడం కూడా రాజేష్ శర్మకు కలిసొచ్చిందని విశ్లేషకులు చెబుతున్నారు. ఇతర పార్టీలతో పోలిస్తే సంఘటిత ప్రచారం, గ్రౌండ్ లెవల్ ప్లానింగ్ బీజేపీకి అడ్వాంటేజ్‌గా మారిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ పరిణా మాలతో 52వ డివిజన్‌లో రాజేష్ కుమార్ శర్మను బలమైన అభ్యర్థిగా రాజకీయ వర్గాలు చూస్తుండటంతో, పోటీ మరింత ఉత్కంఠభరితంగా మారింది.

## కాంగ్రెస్ బూటకపు మాటలను నమ్మవద్దు

- బీసీల గళం వినిపించే అభ్యర్థులను గెలిపించండి

సూర్య పెద్దపల్లి ప్రతినిధి



పెద్దపల్లి మున్సిపల్ ఉప ఎన్నికల ప్రచారం చివరి రోజున తెలంగాణ రాజ్యాధికార పార్టీ (TRP) తన జోరును ప్రదర్శించింది. వార్డు నంబర్లు 2, 21, 22, 27లలో పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా జిల్లా అధ్యక్షుడు ఉదయ్, గుండె బోయిన స్వామి నేతృత్వంలో నిర్వ హించిన ముగింపు ప్రచార కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభు త్వం ప్రజలను మోసం చేస్తోందని వారు మండిపడ్డారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని సక్రమంగా నెరవేర్చలేదని, కేవలం బూటకపు మాటలతో కాలయాపన చేస్తూ ప్రజలను మభ్యపెడుతోందని విమర్శించారు. అభివృద్ధి కంటే మాటలకే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించారు.బీసీల హక్కులు, ఆత్మగౌరవం, రాజకీయ భాగ స్వామ్యం కోసం రాజీలేని పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ తెలంగాణ రాజ్యాధికార పార్టీయేనని వారు స్పష్టం చేశారు. జనాభా ప్రాతిపదికన బీసీలకు దక్కాల్సిన వాటాను సాధించుకోవడమే తమ పార్టీ ప్రధాన అజెండా అని పేర్కొ న్నారు.పలు వార్డులలో పోటీ చేస్తున్న తమ పార్టీ అభ్యర్థులు స్థానికులకు అందుబాటులో ఉండి సమస్యలను పరి ష్కరిస్తారని హామీ ఇచ్చారు. బీసీల గళాన్ని మున్సిపల్ కౌన్సిల్‌లో బలంగా వినిపించాలంటే 'కత్తెర' గుర్తుకు ఓటు వేసి నలుగురు అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

## రాబోయే జిల్లా స్థాయి పోటీల్లో విద్యార్థులు రాణించాలి

- ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్

సూర్య, సెంటినరీ కాలనీ



రాబోయే జిల్లా స్థాయి పోటీల్లో విద్యార్థులు రాణించాలని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ బలుసు విష్ణువర్ధన్ అన్నారు.మంథని నియోజకవర్గ స్థాయి సీఎం కప్ విజేతలైన జేఎన్టీయూ మంథని విద్యార్థులను ప్రిన్సి పాల్ బలుసు విష్ణువర్ధన్ సోమవారం ఒక ప్రత్యేక కార్య క్రమంలో అభినందించారు. మంథనిలో జరిగిన నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీల్లో విజేతగా, వాలీబాల్, ఖోఖో లో ద్వితీయ బహుమతులు సాధించారు. వారిని ప్రిన్సిపాల్ బలుసు విష్ణువర్ధన్ పేరుపేరునా అభినందిస్తూ రాబోయే జిల్లా స్థాయి పోటీల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి సుమన్, ఫిజికల్ డైరెక్టర్లు పింగళి కృష్ణారెడ్డి, జి.సునీల్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అబాకస్ పోటీల్లో ఐపీఎస్ విద్యార్థుల ప్రతిభ

సూర్య-సుల్తానాబాద్




రాష్ట్రస్థాయి అబాకస్ పోటీల్లో పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభను కనబరిచి ఘన విజ యం సాధించారు. ఆదివారం హైదరాబాద్‌లో విశ్వం ఎడ్యు టెక్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అబాకస్ పోటీల్లో 3వ తరగతి విద్యార్థిని ఎం.కృతిక జూనియర్ విజువలైజే షన్ కేటగిరీలో ఛాంపియన్ అవార్డుతో మొదటి స్థానం, 6 వ తరగతి ఎం. రితన్య సీనియర్ అబాకస్ జీనియస్ అవార్డులో మూడవ స్థానం, 5వ తరగతి హన్సిక సీనియర్ అబాకస్ రైజింగ్ స్టార్ విభాగంలో నాలుగో స్థానం, 1వ తరగతి మాన్విత స్టార్ జూనియర్ అబాకస్ జీనియస్ అవార్డులో మూడవ స్థానం సాధించి బహుమతులు అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ, అధ్యాపకులు అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో

## మూడు రోజుల పాటు వర్క్ షాప్ ప్రారంభం...

సూర్య - పెద్దపల్లి రూరల్




మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో టాస్క్ వారి ఆధ్వర్యంలో డిబిఎంఎస్ ప్రోగ్రామింగ్ విత్ ఎస్ క్యూ ఎల్ అను అంశంపై మూడు రోజుల పాటు నిర్వ హించే వర్క్ షాప్‌ను ప్రారంభించారు. రిసోర్స్ పర్సన్ రత్న ప్రియ మాట్లాడుతూ కళాశాలలో డిబిఎంఎస్ ప్రోగ్రామింగ్ విత్ ఎస్ క్యూ ఎల్‌కి సంబంధించి అత్యాధునిక ప్రయోగశాలలు కల్పించబడ్డాయని సంతృప్తిని వ్యక్తం చేశారు. కళాశాల చైర్మన్ ఎడవెల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ తమ కళాశాలలో మారుతున్న కాలానికి అనుగుణంగా అత్యాధునిక ప్రయోగశాలలు మరియు మౌలిక సౌకర్యాలు కల్పించబడుతున్నాయని పేర్కొన్నారు. కళాశాల డైరెక్టర్ ఏ.నవత మాట్లాడుతూ టాస్క్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.శ్రీనివాస్ మాట్లాడు తూ తమ కళాశాలలో విద్యార్థుల యొక్క నైపుణ్యం పెంపొందించడంలో భాగంగా ఇటువంటి వర్క్ షాప్‌లు నిర్వ హించి అధిక సంఖ్యలో ఉద్యోగ నియామకాలలో ముందున్నామని పేర్కొన్నారు. ఇందులో భాగంగా కళాశాల అకౌంట్స్ ఆఫీసర్ పి.పవన్ కుమార్, డిప్లమా అకాడమిక్ ఇంచార్జ్ ఎండి ఇజాజ్ ఖాన్, డిప్లమా కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి శశికాంత్, నవ్య, షాకీర్,శిరీష అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆశీర్వదించి గెలిపించండి... అభివృద్ధి చేసి చూపిస్తా

## - 62వ డివిజన్ కార్పొరేటర్ స్వతంత్ర అభ్యర్థి నందెల్లి రమ

సూర్య కరీంనగర్




కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో 62వ డివిజన్ స్వతంత్ర అభ్యర్థి నందెల్లి రమ ప్రచారంలో ముందుకు దూసుకుపోతున్నారు. ఆశీర్వదించి గెలిపించండి డివిజన్లో అభివృద్ధి చేసి చూపిస్తానని రమ అన్నారు. తను డివిజన్ అభివృద్ధికే అహర్నిశలు కృషి చేస్తూ ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఓటర్లను అభ్యర్థించారు. సోమవారం డివిజన్లో ఇంటింటా ప్రచారం నిర్వహించి కార్పొరేటర్‌గా అవకాశం ఇవ్వాలని, ఈ నెల 11న జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో ఆపిల్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాల్సిందిగా కోరారు. ఐదేళ్ల కాలంలో దశలవారీగా డివిజన్లో అభివృద్ధి చేసే చూపిస్తానని ఓటర్లకు నందెల్లి రమ భరోసా ఇచ్చారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో అభిమానులు, డివిజన్ ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొంటూ గెలుపు ఉత్సాహాన్ని మరింత పెంచుతున్నారు.

**...ఆపిల్ గుర్తుకే ఓటెయ్యండి.... నందెల్లి రమను గెలిపించండి....**


# 44వ వార్డులో దూసుకుపోతున్న సింహం

## - తుముల వజ్రమ్మ జనార్ధన్లకు బ్రహ్మరథం పడుతున్న ఓటర్లు

సూర్య కరీంనగర్




కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారపర్వంలో 44వ డివిజన్ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థిని తుముల వజ్రమ్మ జనార్ధన్ సింహంలా దూసుకుపోతున్నారు. అభివృద్ధి లక్ష్యం, ప్రజల సేవయే మార్గం అనే నినాదంతో ఆమె చేపట్టిన ప్రచారానికి ఓటర్ల నుండి అపూర్వ స్పందన లభిస్తుంది. డివిజన్లోని పలు కాలనీలో నిర్వహిస్తున్న ప్రచారంలో ప్రజలు ఆమెకు బ్రహ్మరథం పడుతున్నారు. ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ గుర్తు అయిన సింహం గుర్తుపై పోటీ చేస్తున్న వజ్రమ్మ డివిజన్లోని ప్రతి గడపను తడుతూ అభ్యర్థిస్తున్నారు. తనను గెలిపిస్తే 44వ డివిజన్ రూపురేఖలు మారుస్తాను అని వజ్రమ్మ హామీ ఇస్తూ ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసా కల్పిస్తుండడంతో డివిజన్‌లో ఆమె వైపు ఓటర్లు మొగ్గు చూపుతున్నారు. ప్రచార పొడవున యువత, మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వజ్రమ్మకు మద్దతు ప్రకటిస్తున్నారు. తుముల సంతోష్ కుమార్ వ్యూహరచన, ప్రజల మద్దతు వెరసి వజ్రమ్మ 44 వ వార్డులో సింహంలా గర్జించడం ఖాయమని పార్టీ వర్గాలు సైతం ధీమా వ్యక్తం చేస్తున్నాయి.






# కరీంనగర్ జిల్లా కలెక్టర్ వినూత్న చొరవ విజయం

## - 18 నెలల్లోనే 22 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టెడ్ ఎడ్ శిక్షణ

సూర్య కరీంనగర్



కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి దూరదృష్టితో కూడిన ఆలోచన సత్ఫలితాలను ఇచ్చింది. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ప్రపంచ వేదికలపై నిలబెట్టాలనే లక్ష్యంతో ప్రారంభించిన టెడ్ ఎడ్ శిక్షణా కార్యక్రమం అద్భుత విజయాన్ని సాధించింది. అక్టోబర్ 2024లో పారమిత గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాద్ రావుతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం, మూడేళ్ల కాలపరిమితిలో 20 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టెడ్ ఎడ్ టాక్స్‌లో శిక్షణ ఇవ్వాల్సి ఉంది. అయితే, నిర్ణీత గడువు కంటే ఏడాదిన్నర (18 నెలలు) ముందుగానే 22 మంది విద్యార్థులు శిక్షణ పూర్తి చేసుకుని ప్రసంగాలను విజయవంతంగా అందించారు. ఈ 22 మంది విద్యార్థుల ప్రసంగాలను న్యూయార్క్‌లోని టెడ్ ఎడ్ ప్రధాన కార్యాలయం అధికారికంగా ఆమోదించింది. టెడ్ ఎడ్ టాక్స్‌లో విద్యార్థులు కనబరిచిన అద్భుతమైన ప్రతిభ పట్ల కలెక్టర్ తమ అపారమైన ఆనందాన్ని మరియు సంతృప్తిని వ్యక్తం చేశారు. విద్యార్థులు కనబరిచిన ప్రతిభకు ముగ్ధులైన కలెక్టర్ పమేలా సత్పతి, ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృతం చేస్తూ ఫిబ్రవరి 9న తన చాంబర్‌లో పారమిత గ్రూప్ చైర్మన్‌తో ఒప్పందాన్ని పునరుద్ధరించారు. ఈ నూతన ఒప్పందం ప్రకారం వచ్చే రెండేళ్లలో మరో 30 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నారు. 2026 సంవత్సరానికి 15 మంది, 2027 సంవత్సరానికి మరో 15 మంది విద్యార్థులను ఎంపిక చేస్తారు. పారమిత స్కూల్స్, పారమిత టెడ్ ఎడ్ క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాల, మండల, జిల్లా స్థాయిలలో ఈ ఎంపిక ప్రక్రియ నిర్వహించ బడుతుంది. ఈ కార్యక్రమానికి సంబంధించిన శిక్షణ, వసతి మరియు ఇతర ఖర్చులన్నీ పారమిత పాఠశాలలు తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత (CSR) సి.యస్ ఆర్. కింద భరిస్తున్నాయి. కరీంనగర్ అడిషనల్ కలెక్టర్, డి.ఇ.ఓ. అశ్విని తానాజీ, ఐ.ఏ.ఎస్. ఈ వినూత్న ప్రయత్నాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పారమిత డైరెక్టర్, టెడ్ ఎడ్ క్యూరేటర్ హన్మంతరావు, అసిస్టెంట్ క్యూరేటర్ అశుతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక అభ్యాస అధ్యయనం మోడల్ పరీక్షలు నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

సూర్య కరీంనగర్ ప్రతినిధి





ప్రాథమిక పాఠశాల విద్యార్థుల చదువును అంచనా వేసే అధ్యయనం "ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ"లో భాగంగా విద్యా ర్థులకు మాక్ పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, గోపాలపూర్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. 3వ తరగతి విద్యార్థులతో గణితం, ఆంగ్ల పాఠాలు చదివించారు. ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ కి సంబంధించిన మోడల్ టెస్ట్ పేపర్లలోని పలు ప్రశ్నలను అడుగుతూ విద్యార్థుల నుండి సమాధానాలు రాబట్టారు. ప్రతి విద్యార్థితో పాఠాన్ని చదివిస్తూ స్పష్టంగా అర్థవంతంగా చదివేందుకు మెళకువలు నేర్పారు. ప్రతి విద్యార్థి నోట్ బుక్ లో రైటింగ్ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీలో భాగంగా జిల్లాలోని ఏ పాఠశాలలోనైనా విద్యార్థులకు ర్యాండడమైజేషన్ విధానంలో పరీక్షలు జరుగుతాయని, అందువల్ల ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధతో ఎఫ్.ఎల్.ఎస్ కి సిద్ధం చేయాలని అన్నారు. విద్యార్థులకు తరచూ మాక్ టెస్టులు నిర్వహించాలని ఆదేశించారు. మండల విద్యాధికారులు ఎప్పటికప్పుడు ఈ అంశంపై సమీక్ష నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. బుధవారం బోధన కార్యక్రమానికి ప్రాధాన్యత ఇస్తూ కఠినమైన పాఠాల పట్ల దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యా సంవత్సరం కొద్ది కాలమే ఉన్నందున ప్రతి విద్యార్థి పై శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, మండల విద్యాధికారి వాసవి పాల్గొన్నారు.

# అవకాశం ఇవ్వండి... అభివృద్ధి చేసి చూపిస్తా

## - కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ 10వ డివిజన్ స్వతంత్ర అభ్యర్థి సొగాని కొమురయ్య

సూర్య కరీంనగర్

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 10వ డివిజన్ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న సొగాని కొమురయ్య ప్రజాసేవకే పరితపించే వ్యక్తిగా స్థానిక ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. ఎప్పుడూ ప్రజల మధ్యలోనే ఉంటూ, ప్రతి ఇంటి సమస్యను స్వయంగా తెలుసుకుని పరిష్కారం కోసం కృషి చేసే నాయకుడిగా ఆయన పేరు తెచ్చుకున్నారు. "ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వం అవసరం" అనే లక్ష్యంతో ఎన్నికల బరిలోకి దిగినట్లు తెలిపారు. ఏసీ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. సొగాని కొమురయ్య మాట్లాడుతూ, తాను గెలిస్తే డివిజన్ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ మౌలిక వసతుల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని చెప్పారు. ముఖ్యంగా రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా, వీధి దీపాల ఏర్పాటు వంటి ప్రజలకు నేరుగా ఉపయోగపడే అంశాలను ముందుగా పరిష్కరించేందుకు కార్యాచరణ రూపొందించానని వెల్లడించారు. డివిజన్‌లో ఉన్న ప్రతి సమస్యపై తనకు పూర్తి అవగాహన ఉందని, వాటిని దశలవారీగా పరిష్కరించి 10వ డివిజన్‌ను ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ప్రజలతో నిత్యం మమేకమై ఉండే స్వభావం కారణంగా ఆయనకు స్థానికంగా విశేష ఆదరణ లభిస్తోంది. యువత, మహిళలు, పెద్దలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ సొగాని కొమురయ్యకు మద్దతు తెలుపుతున్నారు. ప్రజల సమస్యలపై స్పందించే, ఎప్పుడైనా అందుబాటులో ఉండే వ్యక్తి అనే నమ్మకం ఓటర్లలో పెరుగుతోందని ఆయన అనుచరులు పేర్కొంటున్నారు. తాను పదవి కోసం కాకుండా సేవ కోసం పోటీ చేస్తున్నానని, గెలిస్తే ప్రతి కాలనీ అభివృద్ధి పనులనుపారదర్శకంగా అమలు చేస్తానని కొమరయ్య తెలిపారు. అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తానని, ప్రజలతో నిరంతరం సంప్రదింపులు కొనసాగిస్తూ వారి సూచనలతోనే అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని చెప్పారు. డివిజన్ ప్రజల ఆశీర్వాదమే తన బలం అని, ఒక్క అవకాశం ఇస్తే నిజాయితీతో సేవ చేసి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటానని సొగాని కొమరయ్య ఓటర్లను కోరారు. "ప్రజలతో కలిసి, ప్రజల కోసం పనిచేసే నాయకత్వం" అనే నినాదంతో ఎన్నికల బరిలో ఉన్న తనకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.





# గెలుపు బాటలో మల్లికార్జున రాజేందర్

## - 46వ డివిజన్ అభివృద్ధికి హస్తం బలం



**సూర్య కరీంనగర్**

కరీంనగర్ నగర పాలక సంస్థ ఎన్నికల్లో 46వ డివిజన్ కాంగ్రెస్ కార్పొరేటర్ అభ్యర్థి మల్లికార్జున రాజేందర్ గెలుపు దిశగా దూసుకెళ్తున్నారు. ప్రజల మధ్య నిత్యం ఉంటూ, సమస్యలపై స్పందించే నాయకుడిగా గుర్తింపు పొందిన రాజేందర్ మల్లికార్జునకు డివిజన్ వ్యాప్తంగా రోజురోజుకు ఆదరణ పెరుగుతోంది.డివిజన్ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ప్రజలతో మమేకమై పని చేసే నాయకుడిగా రాజేందర్ పేరు నిలిచింది. గతంలో ప్రజా సమస్యల పరిష్కారానికి చేసిన కృషి, ఆపద సమయంలో ప్రజలతో పాటు నిలిచిన తీరును గుర్తుచేసుకుంటూ ఈసారి తమ ఓటు కాంగ్రెస్ పార్టీకి, హస్తం గుర్తుకే అని స్థానికులు స్పష్టం చేస్తున్నారు.ప్రస్తుతం ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజేందర్ ఇంటింటా తిరుగుతూ ఓటర్లను కలుసుకుంటున్నారు. ప్రతి గల్లీ, ప్రతి కాలనీ సమస్యలను తెలుసుకుంటూ ప్రజలతో నేరుగా మాట్లాడి తమ అభిప్రాయాలను తెలుసుకుంటున్నారు. డ్రైనేజీ, తాగునీరు, రోడ్లు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని పరిష్కరిస్తామని హామీ ఇస్తున్నారు. అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని స్పష్టం చేస్తున్నారు.“మీ ఆశీర్వాదంతో గెలిస్తే 46వ డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాను. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తాను” అని మల్లికార్జున రాజేందర్ ఓటర్లను కోరుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి దృక్పథాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు.డివిజన్ ప్రజలు కూడా రాజేందర్ మల్లికార్జునకు ఘన స్వాగతం పలుకుతూ, ఈసారి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేస్తున్నారు. నిజాయితీ, సేవాభావం, ప్రజల పట్ల నిబద్ధతే ఆయనకు ప్రధాన బలమని స్థానిక కాంగ్రెస్ నాయకులు అంటున్నారు.46వ డివిజన్‌లో సుస్థిర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం హస్తం గుర్తుకు ఓటు వేసి మల్లికార్జున రాజేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి అని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, డివిజన్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొంటూ గెలుపు ఉత్సాహాన్ని మరింత పెంచుతున్నారు.

# గెలుపు దిశగా మేచినేని అశోక్ రావు

## - అభివృద్ధితో ప్రజల మన్ననలు



**సూర్య కరీంనగర్**

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో 51వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి మేచినేని అశోక్ రావు గెలుపు బాటలో దూసుకెళ్తున్నారు. డివిజన్‌లో గతంలో చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రజలకు అందుబాటులో ఉండే స్వభావం కారణంగా ఆయనకు ప్రజల మద్దతు రోజురోజుకు పెరుగుతోందని స్థానికులు పేర్కొంటున్నారు. డివిజన్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన నాయకుడిగా, అవసర సమయంలో ప్రజలతో పాటు నిలిచే ఆత్మీయ వ్యక్తిగా మేచినేని అశోక్ రావు గుర్తింపు పొందారు. ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకుని వెంటనే స్పందించే నాయకత్వం ఆయన ప్రత్యేకతగా నిలిచిందని కార్యకర్తలు చెబుతున్నారు. కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీ, స్ట్రీట్ లైట్స్, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ఆయన చేసిన కృషిని ప్రజలు గుర్తుంచుకుంటున్నారని తెలిపారు. ప్రస్తుతం ఎన్నికల ప్రచారంలో భాగంగా మేచినేని అశోక్ రావు ఇంటింటా తిరుగుతూ ఓటర్లను కలుసుకుని కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. “డివిజన్ అభివృద్ధి కొనసాగాలంటే మీ ఆశీర్వాదం అవసరం. మీ విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ మరింత సేవ చేయడానికి అవకాశం ఇవ్వండి” అని ప్రజలను కోరుతున్నారు. స్థానికులు కూడా అశోక్ రావును ఆప్యాయంగా స్వాగతిస్తూ భారీ మెజార్టీతో గెలిపిస్తామని హామీ ఇస్తున్నారు. గతంలో చేసిన సేవలు, అభివృద్ధి పనుల ఆధారంగా ఈసారి ఆయనకు గెలుపు ఖాయం అవుతుందనే నమ్మకం బీఆర్ఎస్ శ్రేణుల్లో వ్యక్తమవుతోంది. కారు గుర్తుకే ఓటు వేసి 51వ డివిజన్‌ను మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు మేచినేని అశోక్ రావును భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఎన్నికల వేళ డివిజన్ వ్యాప్తంగా కొనసాగుతున్న ప్రచార కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు.

# హుజురాబాద్‌లో కాంగ్రెస్ విస్తృతంగా ప్రచారం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం సోమవారం జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు పట్టణంలోని పలు వార్డుల్లో విస్తృతంగా పర్యటించి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలవడం ద్వారా మున్సిపాలిటీలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. ప్రజలు ప్రజాపాలన చేస్తున్న కాంగ్రెస్ పార్టీ పట్ల పూర్తి విశ్వాసం కలిగి ఉన్నారని, అందుకే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడానికి సిద్ధపడ్డారని అన్నారు. ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధిస్తున్నారని, అదే మాదిరిగా మున్సిపాలిటీలో కూడా కాంగ్రెస్ అభ్యర్థులు గెలుచుకోవడం ఖాయమని వారన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గుర్రం హరిబాబు, వడ్లూరి శ్రీలేఖ, సొల్లు సునీత తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ అభివృద్ధే నా లక్ష్యం

## - బీజేపీ 51వ డివిజన్ అభ్యర్థి బండారి వేణు

**సూర్య కరీంనగర్**



నగరపాలక సంస్థ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ 51వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి బండారి వేణు డివిజన్‌లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కమలం పువ్వు గుర్తుతో ఓటర్లను కలుస్తూ, తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. “మీకు అందుబాటులో, మీ కళ్లముందే ఎదిగిన బిడ్డగా మీ సేవకు ముందుకు వచ్చాను. 51వ డివిజన్‌ను మరింత అభివృద్ధి చేసుకునేందుకు అవకాశం ఇవ్వండి” అంటూ ఓటర్లను ఆప్యాయంగా అభ్యర్థించారు.ఈ సందర్భంగా బండారి వేణు మాట్లాడుతూ ప్రజల సేవే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. “మీరే నా బలం, మీరే నా బలగం. మీ ఆశీర్వాదంతో గెలిచి డివిజన్ అభివృద్ధికి అంకితమవుతాను” అని పేర్కొన్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చొరవతో కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధుల ద్వారానే కరీంనగర్ నగరం అభివృద్ధి చెందిందని ఆయన అన్నారు. 51వ డివిజన్‌కు ప్రత్యేకంగా కేంద్ర నిధులు తీసుకువచ్చి మురికి కాలువల సమస్య, మంచినీటి కొరత, రోడ్ల దుస్థితి వంటి ప్రధాన సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. డివిజన్‌లోని ప్రతి సమస్యపై తనకు పూర్తి అవగాహన ఉందని, కార్పొరేటర్‌గా అవకాశం ఇస్తే నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధ్యతగా సేవ చేస్తానని చెప్పారు.అలాగే యువత, మహిళలు, వృద్ధుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని, పారిశుధ్యం, స్ట్రీట్ లైట్స్, డ్రైనేజీ, రోడ్ల అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా కృషి చేస్తానని తెలిపారు. డివిజన్‌ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు బీజేపీని, కమలం పువ్వు గుర్తును ఆదరించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని బండారి వేణుకు మద్దతు ప్రకటించారు.

# గెలుపు బాటలో కొలగని అనిల్

## - 2వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం జోరు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో 2వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి కొలగని అనిల్ ఎన్నికల ప్రచారాన్ని వేగవంతం చేశారు. డివిజన్‌లో ఇంటింటా తిరుగుతూ ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తనకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని హామీ ఇస్తున్నారు. ఈ సందర్భంగా కొలగని అనిల్ మాట్లాడుతూ, డివిజన్ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సమస్యల పరిష్కారం, పారిశుధ్య మెరుగుదల వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తానని, ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే ప్రజా ప్రతినిధిగా సేవ చేస్తానని పేర్కొన్నారు. ప్రచారం సందర్భంగా స్థానిక ప్రజలు ఆయనకు సానుకూల స్పందన వ్యక్తం చేస్తూ ఆశీర్వదించారు. యువత, మహిళలు, వృద్ధులతో మమేకమవుతూ వారి సమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కార మార్గాలు చూపుతానని చెప్పారు. గతంలో కూడా ప్రజలతో మమేకమై సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్న అనిల్, అదే సేవా భావంతో డివిజన్ అభివృద్ధి కోసం ముందుకు సాగుతానని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించుతూ చేతి గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ పారదర్శకంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు, డివిజన్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కొలగని అనిల్‌కు మద్దతు ప్రకటించారు.

# 6వ వార్డులో ‘హస్తం’ విజయకేతనం దిశగా కట్టా పద్మావతి అడుగులు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి మున్సిపల్ 6వ వార్డులో హస్తం విజయకేతనం దిశగా అభ్యర్థి కట్ట పద్మావతి దూసుకెళ్తుంది.ఆమె ప్రచారానికి వార్డు మహిళలు,యువత అడుగడుగున బ్రహ్మరథం పడుతున్నారు.తన ప్రచారంలో ప్రధానంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలను ప్రజల వద్దకు తీసుకెళ్తున్నారు. రుణమాఫీ తో పాటు ఉచిత బస్సు, ఉచిత కరెంట్ వంటి ఎన్నో సంక్షేమ పథకాలు గురించి ముఖ్యంగా మహిళా ఓటర్లను లక్ష్యంగా చేసుకుని, మహాలక్ష్మి పథకం ద్వారా చేకూరే ప్రయోజనాలను వివరిస్తూ వారి మద్దతు కూడగడుతున్నారు. వార్డులో నెలకొన్న డ్రైనేజీ సమస్యలు, వీధి దీపాల కొరత, సురక్షిత తాగునీటి సరఫరా వంటి మౌలిక వసతుల కల్పనే తన ప్రాధాన్యతని ఆమె నొక్కి చెబుతున్నారు. గత పాలనలో నిర్లక్ష్యానికి గురైన ప్రాంతాలను అభివృద్ధి చేసి, 6వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ ఇస్తూ ప్రచారంలో దూసుకెళ్తున్నారు.స్థానిక పార్టీ శ్రేణులు ఐక్యమత్యంతో ప్రచారంలో పాల్గొంటుండటం ఆమె గెలుపుపై ధీమాను పెంచుతోంది.

# పెరుగుతున్న జనాదరణ

**- 13వ వార్డు బీజేపీ అభ్యర్థి రెడ్డవేన లావణ్య రాజు ప్రచారం జోరు**

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో 13వ వార్డు భారతీయ జనతా పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి రెడ్డవేన లావణ్య రాజుకు ప్రజల నుంచి విస్తృత ఆదరణ లభిస్తోంది. వార్డు వ్యాప్తంగా ఇంటింటా తిరుగుతూ నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారంలో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి ఆమెకు మద్దతు తెలుపుతుండటం గమనార్హం.ప్రచారం సందర్భంగా రెడ్డవేన లావణ్య రాజు మాట్లాడుతూ, ప్రజల సమస్యలే తన అజెండా అని స్పష్టం చేశారు. 13వ వార్డులో మౌలిక వసతులైన తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, స్ట్రీట్ లైట్స్, పారిశుధ్య సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని, కార్పొరేటర్‌గా అవకాశం ఇస్తే వాటి పరిష్కారానికి తొలి ప్రాధాన్యం ఇస్తానని హామీ ఇచ్చారు. మహిళలు, యువత, వృద్ధుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని వార్డును సమగ్రంగా అభివృద్ధి చేస్తానని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు చేరేలా కృషి చేస్తానని, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చొరవతో కరీంనగర్ నగరానికి వచ్చిన నిధులను సద్వినియోగం చేసి వార్డులో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని పేర్కొన్నారు. పారదర్శక పాలన, బాధ్యతాయుత ప్రజాసేవే బీజేపీ లక్ష్యమని ఆమె అన్నారు.ఇంటింటా ప్రచారంలో భాగంగా ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకుంటున్న లావణ్య రాజుకు మహిళలు ప్రత్యేకంగా మద్దతు తెలుపుతున్నారు. “మన మాట వినే నాయకురాలు కావాలి, ఎప్పుడూ అందుబాటులో ఉండే ప్రతినిధి కావాలి” అంటూ ప్రజలు ఆశీర్వాదం అందిస్తున్నారు. యువత కూడా మార్పు కోరుకుంటూ బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారని పార్టీ నాయకులు తెలిపారు.రాబోయే రోజుల్లో 13వ వార్డును అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాలంటే కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని రెడ్డవేన లావణ్య రాజు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళా మోర్చా సభ్యులు మరియు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు.

## 42వ డివిజన్‌లో బీజేపీ అభ్యర్థి యాదగిరి సునీల్ రావు

# విస్తృత ఇంటింటా ప్రచారం

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో 42వ డివిజన్ నుంచి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ మేయర్, బీజేపీ నాయకుడు యాదగిరి సునీల్ రావు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. డివిజన్‌లోని భగత్ నగర్ పరిధిలో వివేకానంద స్కూల్, అయ్యప్ప ఆలయం, గోదాం గడ్డ మెయిన్ రోడ్డు, గోదాం గడ్డ వాటర్ ట్యాంక్, సాయి కృష్ణ థియేటర్ తదితర ప్రాంతాల్లో గడపగడప ప్రచారం చేపట్టి ప్రతి ఇంటిని సందర్శిస్తూ కమలం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ప్రజలను కోరారు.ప్రచారంలో భాగంగా ప్రతి కాలనీ, ప్రతి గల్లీలో మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకుతూ ఇంటిల్లిపాది ఓట్లు తమవేనని హామీ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. స్థానిక ప్రజలు హారతులతో ఘన స్వాగతం పలకడంతో ప్రచార కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగింది. సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించే నాయకుడిగా పేరున్న యాదగిరి సునీల్ రావుకు వార్డు ప్రజల్లో మంచి ఆదరణ కనిపిస్తోంది.ఈ సందర్భంగా బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న ప్రజాహిత, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని హామీ ఇవ్వడంతో ఓటర్లు ఆయన వైపు మొగ్గు చూపుతున్నారని పార్టీ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో చైతన్య యూత్ క్లబ్, ఆదర్శ యూత్ క్లబ్, జై భీమ్ యూత్ క్లబ్, మహాదేవ యూత్ క్లబ్ సభ్యులు, భగత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, డివిజన్ పెద్దలు, మహిళలు, బీజేపీ నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అలుగునూర్ 8వ డివిజన్ ఓటర్ల అపూర్వ ఆదరణ

**- కారు గుర్తుకే పట్టం కట్టేందుకు సిద్ధమైన ప్రజలు**

**- కాల్వ మల్లేశం ప్రచారానికి వెల్లువలా స్పందన**

**సూర్య, తిమ్మాపూర్**



కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారానికి చివరి రోజు అలుగునూర్ 8వ డివిజన్‌లో రాజకీయ ప్రచారం కంటే ఆడబిడ్డల మనసులు కదిలిన పరిస్థితి కనిపించింది. బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి కాల్వ మల్లేశం కు మద్దతుగా నిర్వహించిన ప్రచారంలో పార్టీ పెద్దలు పాల్గొని కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. అయితే ప్రచారం ముగిసే సమయంలో అభ్యర్థి భార్య కాల్వ స్వప్న మాట్లాడారు. మేము రెండు సార్లు ఓడిపోయామని అయినా మీ తీర్పును ఏనాడు తప్పు పట్టలేదని ఈసారి ఒక్కసారి మా మీద నమ్మకం పెట్టి అవకాశం ఇవ్వాలని ఏడుస్తూ తన కొంగు పట్టుకుని ఓట్లు అడగడం అక్కడున్న మహిళల గుండెల్ని తాకింది.ఆ మాటలు వినగానే సభలో చాలామంది మహిళలు కన్నీళ్లు ఆపుకోలేక ఈసారి గెలుపు మీదే బిడ్డా అంటూ ఆశీర్వదించారు. మల్లేశం ప్రచారానికి అలుగునూరు 8వ డివిజన్ ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుండటంతో పార్టీ మరింత బలపడింది.ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు పట్టం కట్టేందుకు ఓటర్లు సిద్ధమవుతున్నారనే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణారావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రావుల రమేష్, రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, పాక్స్ చైర్మన్ స్వామి రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సల్ల మహేందర్, వివిధ మండల అధ్యక్షులు సర్పంచులు పార్టీ నాయకులు మరియు అలుగునూర్ డివిజన్ మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.





## బిఆర్ఎస్ అభ్యర్థులను

# భారీ మెజార్టీతో గెలిపించాలి

**- మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ కరీంనగర్ పట్టణంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని 8, 13, 29, 46, 47 డివిజన్ల బీఆర్ఎస్ అభ్యర్థులు కాల్వ మల్లేశం, కంజర్ల రేణుక, కాంసాల శ్రీనివాస్, బోనాల శ్రీకాంత్, చల్లా స్వరూప హరిశంకర్లను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ ప్రచారంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణ రావు కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించి బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.గతంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న పదేళ్ల కాలంలో చొప్పదండి ప్రాంతంలో అభివృద్ధి పనులు చేపట్టామని, డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ వంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. తెలంగాణ రాష్ట్ర సాధన తర్వాత సాగునీటి ప్రాజెక్టులు, 24 గంటల విద్యుత్ సరఫరా వంటి చర్యలతో రైతులకు మేలు జరిగిందని పేర్కొన్నారు.అలాగే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై కూడా విమర్శలు చేస్తూ, ప్రాంత అభివృద్ధికి అవసరమైన నిధులు తేవడంలో విఫలమైందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఏనుగు రవిందర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పోలింగ్ సందర్భంగా ప్రచార కార్యక్రమాలపై నిషేధం.

**- పోలింగ్, కౌంటింగ్ సందర్భంగా మద్యం దుకాణాలు మూసివేయాలి.**

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పురస్కరించుకుని రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళిని అనుసరిస్తూ మున్సిపల్ ఎన్నికలు జరుగనున్న పరిధిలో ఈ రోజు (ఫిబ్రవరి 09వ తేదీ) సాయంత్రం 5.00 గంటల నుండి ప్రచార కార్యక్రమాలపై నిషేధం అమలులోకి వస్తుందని, ఎన్నికలు ముగిసేంత వరకు ఆంక్షలు అమలులో ఉంటాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ సమయంలో ఎవరు కూడా బహిరంగ ఎన్నికల ప్రచారం చేయరాదని అన్నారు. ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి, ఎం.సి.సి బృందాలు, పోలీస్ అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని, కట్టుదిట్టమైన నిఘా కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ దృష్ట్యా ఈ నెల 9వ తేదీ సోమవారం సాయంత్రం 5.00 గంటల నుండి 11వ తేదీ పోలింగ్ ముగిసేంత వరకు మద్యం షాపులను మూసివేయించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియను పురస్కరించుకుని ఈ నెల 13న కూడా మద్యం దుకాణాలు మూసివేయాలని, కౌంటింగ్ ముగిసేంత వరకు డ్రై డే అమలు లో ఉంటుందని తెలిపారు.

# అవినీతి పరులకు మున్సిపాలిటి అప్పగిస్తే అదోగతి

## - మున్సిపాల్ లో కాంగ్రెస్ కు అధికారం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తాం..

## - రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..

## - చివరి రోజు హోరెత్తిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం..

## - వేలాది మందితో పట్టణంలో భారీ ర్యాలీ

**సూర్య ధర్మపురి**

ధర్మపురి మున్సిపాలిటిని పోరపాటున అవినీతి పరులకు అప్పగిస్తే అందోగతి పాలు అవుతుందని తనకు ఎమ్మెల్యేగా అధికారం ఇచ్చిన ధర్మపురి ప్రజలు మున్సిపాలిటి ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే ధర్మపురి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధర్మపురి ఓటర్లకు పిలుపు నిచ్చారు. సోమవారం మున్సిపాల్ ఎన్నికల ప్రచారంలో చివరి రోజు ధర్మపురి పట్టణంలో మంత్రి భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని పటేల్ చౌరస్తా నుండి ప్రారంభమైన ర్యాలీ గాంధీ చౌక్, నంది చౌరస్తా అంబేద్కర్ జంక్షన్ ల మీదుగా ఎస్ఎచ్ ఫంక్షన్ హాల్ వరకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పటేల్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో ధర్మపురి ఎమ్మెల్యే, ధర్మపురి మున్సిపాల్ చైర్మన్, ధర్మపురి శ్రీలక్ష్మి నర్సింహాస్వామి ఆలయంలో కమిటి చైర్మన్ లు అధికారంలో ఉన్నప్పటికీ ధర్మపురి పట్టణాభివృద్ధిని ఎవ్వరు పట్టించుకోలేదని విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో ధర్మపురి మున్సిపాలిటిని అవినీతి మయం చేశారని మంత్రి



ఆరోపించారు. ప్రజలకు కనీస అవసరాలు విషయం పట్టించుకోక పోవడంతో కనీస మౌలిక సదుపాయాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంత్రి తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత సీసీ రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణం చేస్తున్నామని మంత్రి వివరించారు. రానున్న రోజుల్లో ధర్మపురి పట్టణాన్ని, ఆలయాన్ని అభివృద్ధి చేయాలంటే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీలో 15మంది కాంగ్రెస్ కౌన్సిలర్లను గెలిపించాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు.

**- రెపరెపలాడిన కాంగ్రెస్ జెండాలు..**

మున్సిపల్ ఎన్నికల చివరి రోజు ప్రచారంలో ధర్మపురిలో ఎక్కడ చూసిన కాంగ్రెస్ పార్టీ జెండాలు రెపరెపలాడాయి. పట్టణంలోని 15వార్డుల నుంచి పెద్ద సంఖ్యలో మహిళలు ర్యాలీకి తరలివచ్చారు. మూడు రంగుల జెండాతో మంత్రి లక్ష్మణ్ కుమార్ ముందుకు సాగగా మంత్రిని అనుసరిస్తు మహిళలు పెద్ద సంఖ్యలో మంత్రి వెంట ర్యాలీగా ముందుకు సాగారు. ఎన్నికల ప్రచారం చివరి రోజు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చి మంత్రి అడ్లూరికి మద్దతు తెలపడంతో ప్రతిపక్ష పార్టీలకు దిమ్మ తిరిగినట్లు అయింది.

**- సహపంక్తి భోజనం చేసిన మంత్రి అడ్లూరి**

ఎన్నికల ప్రచారంలో చివరి రోజు పెద్ద సంఖ్యలో తరలివచ్చిన మహిళలకు, పార్టీ కార్యకర్తలకు ఎస్ఎచ్ గార్డెన్లో సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మహిళలు, కార్యకర్తలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అక్క చెల్లెల్లు, అన్నదమ్ములతో కలిసి తినడం సంతోషంగా ఉందని మంత్రి అడ్లూరి అన్నారు. ఈ కార్యక్రమంలో 15 వార్డుల కౌన్సిల్లర్ అభ్యర్థులు, ప్రజలు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 50 కోట్లతో సుల్తానాబాద్ మున్సిపల్ కు నూతన శోభ

## - అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తా - కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించండి

## - ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**సూర్య - సుల్తానాబాద్**

సుల్తానాబాద్ మున్సిపల్ ను మరో 50 కోట్ల రూపాయలతో అద్భుత నగరంగా తీర్చిదిదిందుకు కృషి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సోమవారం చివరి రోజు మున్సిపల్ పరిధిలోని 15 వార్డు ల అభ్యర్థులతో కలిసి మున్సిపాలిటీలో పూసాల ఆరెపల్లి నుండి అన్ని వార్డుల గుండా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక తెలంగాణ చౌరస్తా అంబేద్కర్ కూడలి వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై ఓటు వేసి 15 వార్డుల కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన రెండు సంవత్సరాల కాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఉన్న సాన్నిత్యంతో పెద్దపల్లి నియోజకవర్గంలో నీళ్లు పారినట్లు నిధులను పారించానని 1000 కోట్ల




రూపాయలతో అభివృద్ధి పనులను చేపడుతు న్నారని అన్నారు. గత పాలకులు ప్రజలకు చేసింది శూన్యమని పెద్దపల్లి నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో భ్రష్టు పట్టించారని అన్నారు. సుల్తానాబాద్ లో 4 కోట్లతో నూతన బస్టాండ్ నిర్మాణం చేపట్టేందుకు కృషి చేస్తానని తెలిపారు. సుల్తానాబాద్ చెరువు తోపాటు కుంటలను బతుకమ్మ ఘాటుగా తీర్చిదిద్దామని హామీ ఇచ్చారు. సుల్తానాబాద్ పట్టణంలో నిరంతర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని . ఇప్పటికే సుల్తానాబాద్ పట్టణాన్ని రెండు సంవత్సరాల కాలంలో 20 కోట్లతో అభివృద్ధి చేశామని 15 కోట్లు టెండర్లు పిలిచి పనులు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నూతన అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని 8 లక్షల రూపాయల తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి తో తనకున్న సాహిత్యం ద్వారా డైనింగ్ టేబుల్ పై కూర్చుని సంతకం చేపించి మరీ నిధులు తీసుకువచ్చి నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని 15 వార్డ్ కౌన్సిలర్ల ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభివృద్ధికి బాటలు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాశరావు, ఆయిల రమేష్, శ్రీగిరి శ్రీనివాస్, 15 వార్డుల కౌన్సిలర్ అభ్యర్థుల తోపాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# జగిత్యాల ఎంసిహెచ్ లో అండాశయ కణితి తొలగింపు

## - 4 గంటలు కష్టపడి ఆపరేషన్ చేసిన డాక్టర్లు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల ప్రభుత్వ మాత, శిశు ఆసుపత్రిలోని ఓబీజీ వైద్యులు అరుణ, మాధవిలు 36 వారాల గర్భిణీ పరిమాణానికి అనుగుణంగా ఉన్న ఎడమ అండాశంలో కణితితో ఉన్న 36 ఏళ్ల మహిళా కడుపులో ఉన్న పెద్ద కణితిని అన్వేషణాత్మక లాపరోటమి ఆపరేషన్ చేసి తీసివేశారు. సుమారు నాలుగు గంటలపాటు కష్టపడి అరుదైనా ఆపరేషన్ చేసి మహిళా కడుపులోని పెద్ద కణితిని తొలగించి ఆమెను ప్రాణాపాయం నుండి రక్షించారు. మునుపటి 3 లోయర్ - సెగ్మెంట్ సిజేరియన్ విభాగాల చరిత్ర కలిగిన గ్రావిడ 3 పారా రోగి ఆసుపత్రిలో చేరగా ప్రభుత్వ డాక్టర్లు అరుణ, మాధవి లు ఎంతో కష్టపడి ఆమెకు ప్రాణాంతకశీగా ఉన్న కణితిని శస్త్ర చికిత్స చేసి తొలగించి రోగినీ బ్రతికించిన సంఘటన పట్ల కుటుంబ సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది డాక్టర్లను అభినందించారు.



కడుపులోంచి తొలగించిన కణితి నిర్ధారణ కోసం హిస్టోపాథాలాజికల్ పరీక్ష కోసం పంపించినట్లు డాక్టర్లు అరుణ, మాధవిలు తెలిపారు.

### ఘనంగా 55 వ పిఆర్టీయు టిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని పిఆర్టీయు టిఎస్ కార్యాలయంలో 55వ పిఆర్టీయు టిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పి ఆర్ టి యు టి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు సామల యాదగిరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమమే కాకుండా విద్యావ్యవస్థ బలోపేతం కోసం పి ఆర్ టి యు కృషిచేసిందని అదేవిధంగా ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ఎన్నో జీవోలు సాధించిన ఘనత పి ఆర్ టి యు ది వారన్నారు. ఉపాధ్యాయులు ఉమ్మడి సర్వీసు రూల్స్ గాని 010 జీతాలు గాని అప్రెంటిషిప్ రద్దు గాని అదేవిధంగా మహిళా ఉపాధ్యాయులకు స్పెషల్ క్యాజువల్స్ మెటర్నిటీ లీవ్ మరియు చైల్డ్ కేర్ లీవ్ ఇప్పించిన ఘనత పి ఆర్ టి యు దే అని వారన్నారు. సంఘానికి విశిష్ట సేవలు అందించి పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులు చింతపండు నర్సింగం మానేరు శంకరయ్య జనార్ధన్ ల ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఉపాధ్యాయ మాసపత్రిక సంపాదకవర్గ సభ్యులు అబ్దుల్ జమీల్ రాష్ట్ర జిల్లా మండల శాఖ బాధ్యులు పాల్గొన్నారు

### ఎన్నికల సిబ్బంది మూడవ ర్యాండమైజేషన్ పూర్తి

**- జనరల్ అబ్జర్వర్ ఖర్తాడే కాళీచరణ్ సుదామా రావు**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు మూడవ ర్యాండమైజేషన్ విధానంలో ఎన్నికల సిబ్బంది కేటాయింపు పూర్తి చేసినట్లు జనరల్ అబ్జర్వర్ ఖర్తాడే కాళీచరణ్ సుదామా రావు, జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఈ ప్రక్రియ నిర్వహించారు. అనంతరం ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై లోకల్ బాడీస్ అడిషనల్ కలెక్టర్ బి. రాజ గౌడ్, జిల్లా అధికారులతో, కలెక్టరేట్ ఏవో, ఈ డి ఎం తో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల వారీగా రాండమైజేషన్లో పోలింగ్ సిబ్బందిని కేటాయించినట్లు పేర్కొన్నారు. ర్యాండమైజేషన్ లో పోలింగ్ అధికారులు, ఇతర పోలింగ్ అధికారులను కేటాయించినట్లు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల కొరకు నియమించిన ఎన్నికల సిబ్బంది ఎలాంటి తప్పిదాలు జరగకుండా ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పూర్తి నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు. ఎన్నికలు నిర్వహించే 5 మున్సిపాలిటీలలో బ్యాలెట్ బాక్సులు, పోస్టల్ బ్యాలెట్ల తరలింపు, ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, జిల్లా నోడల్ అధికారులు, కలెక్టరేట్ ఏవో, ఈడిఏం పాల్గొన్నారు.

### మీ ఓటు ఒక ప్రశ్నించే గొంతుక కావాలి

**- ధనపురి సాగర్**

**సూర్య కరీంనగర్ టౌన్**

హోమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జనవరి 25 జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆ రోజు నుండి ఇప్పటివరకు ప్రతిరోజు సంస్థ సభ్యులు ప్రతి డివిజన్లో తిరుగుతూ నేను తప్పక ఓటు వేస్తాను మీరు కూడా ఓటు వేయండి కానీ ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలి అనే నినాదంతో ముద్రించిన వాల్ పోస్టర్ ను అంటించి ఓటు విలువను తెలియజేస్తూ, భారత రాజ్యాంగం మనకు కల్పించినటువంటి ఓటు హక్కును మనం తప్పకుండా వినియోగించుకొని నీతి నిజాయితీ గల నాయకున్ని ఎన్నుకోవాలని తద్వారా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని ప్రతి ఒక్కరిని కోరడం జరిగిందని. అలాగే సంస్థ వ్యవస్థాపకులు మరియు సభ్యుల ఇంటికి ఒక బ్యానర్ను కట్టి ఈ విధంగా ప్రచారం నిర్వహించడం జరుగుతుంది అని సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ తెలియజేశారు.



# మున్సిపల్ ఎన్నికలకు అన్ని రకాలుగా సిద్ధంగా ఉండాలి

## - మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సమీక్ష

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

మున్సిపల్ ఎన్నికలు ఈ నెల 11 న జరుగనున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ జూమ్ మీటింగ్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో స్పెషల్ ఆఫీసర్లు మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై జిల్లా కలెక్టర్ విస్తృతంగా సమీక్షించారు. ఓటరు స్లిప్ల పంపిణీ, బ్యాలెట్ బాక్స్ నిల్వ కోసం స్ట్రాంగ్ రూమ్ ల ఏర్పాటు, బ్యాలెట్ బాక్స్ ల ధ్రువీకరణ మరియు అందుకు సంబంధించిన కార్యకలాపాలు, మార్క్ చేయబడిన కాపీ రోల్ తయారీ గురించి, ఎన్నికల సామగ్రి పంపిణీ నిర్ణీత సమయానికి పూర్తయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి తగిన విధంగా సమయానికి అనుగుణంగా ఆహార ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈరోజు అన్ని పోలింగ్ స్టేషన్లను మున్సిపల్ సిబ్బంది సందర్శించి పారిశుధ్య నిర్వహణ, మరుగుదొడ్ల నిర్వహణ ఇతర వసతులను ఎన్నికల సిబ్బందికి ఎలాంటి అంతరాయం కలగకుండా ఉండేలా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. పోలింగ్ రోజున వృద్ధులు దివ్యాంగ ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వీల్‌చైర్లు అందుబాటులో ఉంచాలని, పోలింగ్ కేంద్రాల వద్ద ఏ ఎన్ ఎం, ఆశ వర్కర్లు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని రకాల భద్రత చర్యలు తీసుకొని పూర్తి స్థాయిలో బందోబస్త్ ఏర్పాటు చేసే విధంగా పోలీసు అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా పోలింగ్ అధికారులు డైరీను కచ్చితంగా నిర్వహిస్తూ, పోలింగ్ ప్రక్రియలో జరిగే ప్రతి అంశాన్ని స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. అలాగే పోలింగ్ స్టేషన్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు




అయ్యేలా సరైన ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. దీనితో పాటు ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి సంబంధించి డిఏ, టిఏ చెల్లింపులు నిబంధనల ప్రకారం, ఎలాంటి ఆలస్యం లేకుండా చేపట్టాలని స్పష్టం చేశారు. జిల్లాలో 5 మున్సిపాలిటీలో జరగబోయే ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించి స్పెషల్ ఆఫీసర్లు మున్సిపల్ కమిషనర్ ల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# ప్రజల కోసం పోరాడే పార్టీ సిపిఎం

## - జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి

**సూర్య జమ్మికుంట**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాటాలు నిర్వహించే సిపిఎం పార్టీ అభ్యర్థినీ గెలిపించాలని జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. సోమవారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు అభ్యర్థిని వద్దూరి దివ్య కిషోర్ విజయాన్ని కాంక్షిస్తూ వార్డులో బైక్ ర్యాలీ నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల పక్షాన ప్రజా సమస్యలే పరమావధిగా నిత్య నూతన పోరాటాలు నిర్వహిస్తూ ప్రజల వెన్నంటి ఉంటున్న సిపిఎం పార్టీ అభ్యర్థి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తూ దేశ సంపదను బడా బాబులకు కట్టబెడుతుందన్నారు. కార్మికులకు, కర్షకులకు,



కష్టజీవులకు వ్యతిరేకంగా చట్టాలు తీసుకొస్తుందన్నారు. 29 చట్టాలను4 లేబర్ కోడ్ గా చేసిందని, కార్మికులను మరింత కట్టు బానిసలు చేసే కుట్రేనన్నారు. వ్యవసాయ కూలీల కడుపు కొట్టే ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసిందన్నారు. కొత్త చట్టం తెచ్చినప్పటికీ కూలీలకు ఏమాత్రం ఉపయోగపడే విధంగా లేదన్నారు. విత్తన చట్టం విద్యుత్ సంస్కరణ చట్టాలతో వ్యవసాయ రంగం మరింత క్షీణించి అన్నదాతలు మరింత అరిగోస పడతారన్నారు. దేశభక్తి ముసుగులో దేశాన్ని దివాలా తీయిస్తూ, మతోన్మాద రాజకీయాలను పెంచి పోషిస్తూ దేశ ప్రజల మధ్య విభజన రేఖలు సృష్టిస్తుందన్నారు. అన్నదమ్ముల వలె కలిసిమెలిసి ఉన్న హిందూ,ముస్లింల మధ్య అనైక్యతను సృష్టిస్తుందన్నారు.ప్రజా వ్యతిరేక విధానాల అనుసరిస్తూ, ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తున్న బిజెపి అభ్యర్థులను ఓడించాలని పిలుపునిచ్చారు. ప్రచార కార్యక్రమంలో 22వ వార్డు పార్టీ అభ్యర్థిని వద్దూరి దివ్యకిషోర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గిట్ల ముకుంద రెడ్డి, మండల కమిటీ సభ్యులు దండిగారి సతీష్, బాసిర సంపత్ రావు, జక్కుల రమేష్, వద్దూరి కిషోర్, కన్నం సదానందం, బైరం సమ్మయ్య, రాచపల్లి తిరుపతి, నాయకులు కిరణ్, మధునయ్య, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతకు విఘాతం కలిగిస్తే చర్యలు.

## - డి.ఎస్.పి అడ్లూరి రాములు.. - మున్సిపల్ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు.

**సూర్య మెట్‌పల్లి:-**

ఎన్నికలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని. ఎన్నికలకు పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నామని. కోరుట్ల, మెట్‌పల్లి పట్టణాలలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని పార్టీలు సహకరించాలని డీఎస్పీ రాములు అన్నారు. సోమవారం డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచార గడువు ముగియడంతో పాటు ఈ నెల 11 న జరిగే ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు సహకరించాలని తెలిపారు. అభ్యర్థులు, పార్టీల నాయకులు ఎన్నికల నిబంధనలను విధిగా పాటించాలన్నారు. పోలింగ్ కేంద్రానికి సమీపంలో ఓట్లు అభ్యర్థించే క్రమంలో గొడవలకు ఆస్కారం ఇవ్వకుండా సహకరించాలని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు విలువైందని ప్రలోభాలకు లొంగకుండా ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల నేపథ్యంలో ఎవరైనా గొడవలకు దారి తీసేలా




పరిస్థితులను తీసుకువస్తే వారి పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందన్నారు. పాత నేరస్తులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని వారిపై నిఘా ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ఎన్నికల ప్రచారం కోసం వచ్చిన నాన్ లోకల్ నాయకులు ఎవరైనా ఉంటే పట్టణాలను విడిచి వెళ్లాలని సూచించారు. ఇందుకోసం అర్ధరాత్రి వరకు ఆయా పట్టణాల్లో ఉన్న లాడ్జిల్లో తనిఖీలు నిర్వహిస్తామని అన్నారు. ఎన్నికలు జరిగే కోరుట్ల, మెట్‌పల్లి పట్టణాలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉన్నాయని పోలింగ్ కేంద్రాలలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని ప్రతి మూమెంట్ పరిశీలిస్తామని తెలిపారు.డీఎస్పీ వెంట సిఐ అనిల్ కుమార్, మెట్‌పల్లి ఎస్సై కిరణ్ కుమార్, కోరుట్ల ఎస్ఐ చిరంజీవి ఉన్నారు.

# మోడల్ ప్రవర్తనా నియమావళిని కఠినంగా అమలు చేయాలిలి

## - ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ఖర్గాడే కాళీచరణ్ సుదామా రావు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ, ఎలక్ట్రానిక్ మీడియా మానిటరింగ్ రూమ్, ఎంసీసి కంట్రోల్ రూమ్ ఫిర్యాదు కేంద్రాన్ని ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ఖర్గాడే కాళీచరణ్ సుదామా రావు, జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి బి. సత్యప్రసాద్ తో కలిసి పరిశీలించారు. రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన అన్ని ఫిర్యాదులకు తక్షణ ప్రతిస్పందన అవసరమని ఎన్నికల ప్రక్రియ స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా శాంతియుతంగా జరిగేలా మోడల్ ప్రవర్తనా నియమావళిని కఠినంగా అమలు చేయాలని తెలిపారు. ఫిర్యాదు రిజిస్టర్లు, డాక్యుమెంటేషన్ రియల్-టైమ్ మానిటరింగ్ సిస్టమ్‌లను పరిశీలించారు. వాటి పనితీరు సత్వర ఫిర్యాదుల పరిష్కారంపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఇదేవిధంగా ఎన్నికలు పూర్తయ్యేవరకు తమ ఎన్నికల విధులు సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు.ఈ పరిశీలనలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)బి. రాజా గౌడ్, జిల్లా నోడల్ అధికారులు, కలెక్టరేట్ ఏవో హకీమ్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చాళుక్యుల కాలంనాటి బొమ్మల గుట్టను సందర్శించిన ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (అటానమస్) చరిత్ర విభాగం ఆధ్వర్యంలో విద్యార్థినులు సోమవారం కరిక్యాలలోని ప్రసిద్ధ జైన క్షేత్రం బొమ్మలమ్మ గుట్టను సందర్శించారు. చరిత్ర విభాగం అధిపతి సాసాల మల్లికార్జున్ నేతృత్వంలో జరిగిన ఈ క్షేత్ర పర్యటనలో విద్యార్థినులు వేములవాడ చాళుక్యుల కాలం నాటి చారిత్రక విశేషాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ విద్యార్థినులకు క్రీ.శ. 945 నాటి జినవల్లభుని త్రిభాషా శాసనాన్ని, అందులోని తొలి తెలుగు కంద పద్యాలను, జైన తీర్థంకరుల విగ్రహాల ప్రాధాన్యతను వివరించారు. తరగతి గది బోధనకు అదనంగా ఇటువంటి పర్యటనలు స్థానిక చరిత్రపై అవగాహన పెంచుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీలత, జమున, రక్షిత బి.ఏ విద్యార్థినులు పాల్గొన్నారు.

# విజయవంతమైన ఉచిత మహిళ ఆరోగ్య వైద్య శిబిరం

**సూర్య కోరుట్ల రూరల్**

నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం కోరుట్ల మండలంలోని పైడిమడుగు గ్రామంలో నిర్వహించిన ఉచిత మహిళ ఆరోగ్య వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు ఆధ్వర్యంలో హైదరాబాదులోని కొంపల్లికి చెందిన అప్పి బర్త్ నెస్ట్ ఆస్పత్రి నిర్వాహకులు, సీనియర్ గైనకాలజిస్ట్, ఫెర్టిలిటీ కన్సల్టెంట్ వైద్యులు హేమారెడ్డి, మెట్‌పల్లిలోని శ్రీలక్ష్మి ఆస్పత్రి వైద్యులు మాధురి హాజరై మహిళలకు వైద్య సేవలు అందించారు. గైనకాలజీ విభాగంలో ఉచిత వైద్య పరీక్షలు చేశారు. మహిళలకు సంబంధించిన గర్భధారణ, మాతృత్వ ఆరోగ్యంపై సలహాలు సూచనలు అందించారు. మహిళలకు వచ్చే క్యాన్సర్లపై అవగాహన కల్పించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరానికి కోరుట్ల మండలంలోని దాదాపు అన్ని గ్రామాల నుంచి మహిళలు పాల్గొని వైద్య సేవలు పొందారు. ముందుగా పైడిమడుగు గ్రామంలో గల భక్తులమర్రి దేవాలయంలో గైనకాలజిస్ట్ డాక్టర్ హేమారెడ్డి, డాక్టర్ మాధురి, విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ కోరుట్ల ఇంచార్జీ తిపిరి సుమ, గ్రామ సర్పంచ్ బడుగు భూమేష్, జోగినపల్లి సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి, వార్డు మెంబర్ ఆకువత్తిని నిరంజన్, నాయకులు ప్రదీప్ రావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి

**- ఓటు హక్కు వినియోగానికి 18 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా తప్పనిసరి**

**- జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లాలోని 5 మున్సిపాలిటీల పరిధిలో ఈ నెల 11 తేదీన ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు వెళ్లే సమయంలో ఓటర్ స్లిప్పుతో పాటు 18 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి తప్పనిసరిగా వెంట తీసుకురావాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. ఓటర్ల సౌకర్యార్థం ఎన్నికల కమిషన్ అనుమతించిన గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటిని చూపించి ఓటు హక్కును వినియోగించుకోవచ్చని స్పష్టం చేశారు.

**అనుమతించిన 18 రకాల గుర్తింపు కార్డులు ఇవి**

1) ఓటర్ గుర్తింపు కార్డు
2) ఆధార్ కార్డు
3) జాతీయ గ్రామీణ ఉపాధి హామీ జాబ్ కార్డు
4) ఫోటోతో కూడిన పోస్టాఫీస్ / బ్యాంక్ పాస్‌బుక్
5) కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు
6) డ్రైవింగ్ లైసెన్స్
7) పాన్ కార్డు
8) ఫోటోతో కూడిన ఎస్సీ / ఎస్టీ / బీసీ 9) కుల ధృవీకరణ పత్రాలు
10) భారతీయ పాస్‌పోర్టు
11) ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్
12) కేంద్ర / రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఉద్యోగ గుర్తింపు కార్డు
13) ఎంపీ / ఎమ్మెల్యే / ఎమ్మెల్సీ అధికారిక గుర్తింపు కార్డు
14) దివ్యాంగుల గుర్తింపు కార్డు



15) పట్టాదార్ పాస్ పుస్తకం
16) రేషన్ కార్డు
17) ఫోటోతో కూడిన ఆయుధ లైసెన్స్
18) స్వాతంత్ర్య సమరయోధుల ఐడీ కార్డు ఆర్జీఐ ద్వారా జారీ చేయబడిన ఎన్‌పీఆర్ స్మార్ట్ కార్డు

పై గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి చూపించి ప్రతి అర్హత కలిగిన ఓటరు తన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ కోరారు.

# స్థానిక సంస్థలను బలోపేతం చేసిన ఘనత కేసిఆర్ దే

**- సుపరిపాలన కోసం బిఆర్ఎస్ అభ్యర్థులని గెలిపించండి - రాయికల్ లో గులాబీ జెండా ఎగరవేస్తాం**

**- జగిత్యాలలో ఊహించని మెజార్టీ సీట్లు సాధిస్తాం- ఎమ్మెల్సీ ఎల్.రమణ**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

స్థానిక సంస్థలను బలోపేతం చేసిన ఘనత కేసిఆర్ దే అని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ కార్యాలయంలో సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎల్ రమణ మాట్లాడుతూ మునిసిపాలిటీలు ఆర్థిక స్వావలంబనే ధ్యేయంగా రాజ్యాంగం ప్రకారం ప్రధానంగా బల్దియలో అవకతవకలకు అవకాశం లేకుండా ఉండాలని అన్నారు. మునిసిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ హాయంలో జరిగిన అభివృద్ధిని ప్రజల ముందుంచామని,అధికార పార్టీ వైఫల్యాలను ఎండగట్టామన్నారు. ప్రజాక్షేత్రంలో బీఆర్ఎస్ ప్రచారానికి అపూర్వ స్పందన లభించిందని, జగిత్యాల నియోజ కవర్గంలోని రాయికల్ జగిత్యాల పట్టణంలో గులాబీ జెండా ఎగరవేస్తున్నామని, జగిత్యాల



మునిసిపాలిటిలోను ఊహించని తీర్పును ప్రజలు ఇవ్వబోతున్నారని అన్నారు. ప్రధాన పార్టీలు ఇచ్చిన హామీలు విస్మరించాయని, గులాభి సైనికులకే ప్రజలు పట్టం కట్టబోతున్నారని అన్నారు. నిఖార్సయిన గులాభి సైనికులకు, నిబద్ధత కలిగిన నిజాయితిపరులకే సీట్లు ఇచ్చామని అన్నారు. జగిత్యాలలో గులాబి జెండా హవా నడుస్తోంది, ఓటర్లను ఎన్ని రకాలుగా ప్రలోభ పెట్టినా వారు స్పష్టంగా ఉన్నారు అన్నారు. జగిత్యాల అభివృద్ధి పై వైరల్ అవుతున్న వీడియోలు బీ.ఆర్.ఎస్ హయాంలో చేసినవే అన్నారు. రెండేళ్లలో అక్కడక్కడ సీసీ రోడ్లు తప్ప చేసిందేమీ లేదు, ప్రశ్నించే గొంతుకలకు ఓటేయబోతున్నారు ప్రజలు, ఈ ఎన్నికల్లో ఎలక్షన్ మిరాకిల్ జరగబోతోంది అన్నారు. మెడికల్ కళాశాల,నర్సింగ్ కళాశాల, మాత శిశు కేంద్రం, చింతకుంట చెరువు అభివృద్ధి ఘనత బి.ఆర్ ఎస్ దే, 4520 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేసీఆర్ ఇచ్చినవే, అప్పుడే స్వయంగా కేటీఆర్ లబ్ధిదారులకు అందించారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దావ సురేష్,ఎల్ కార్తికేయ, పట్టణ అధ్యక్షులు అయిల్నేని వెంకటేశ్వర్ రావు, ప్రధాన కార్యదర్శి అల్లాల ఆనంద్ రావు,మాజీ జడ్పీటీసీ కొలుముల రమణ, శీలం ప్రవీణ్, ఆసీఫ్, అనంతుల గంగారెడ్డి, పడిగేల గంగారెడ్డి, ఎండబెట్ల ప్రసాద్, వొళ్ళాల గంగాధర్, వనమాల నిరంజన్, కుడిక్యాల సర్వేశ్వర్, అజ్ఘర్ ఖాన్,వసీం,గంగిపెల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి పాఠశాలలో వైభవంగా 40వ వార్షిక క్రీడా మహోత్సవం

**సూర్య, రాయికల్**

రాయికల్ పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాల 40 సంవత్సరాల ప్రస్థానాన్ని ఘనంగా జరుపుకుంటూ నిర్వహించిన 40వ వార్షిక ఆన్యువల్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది.విద్య, క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాలకు సమతుల్యతనిచ్చే విధంగా ఏర్పాటు చేసిన ఈ వేడుకలు విద్యార్థులు, తల్లిదండ్రులు, అతిథులను ఆకట్టు కున్నాయి.ఈ సందర్భంగా పాఠశాల నాలుగు దశాబ్దాల విజయగాథను వివరిస్తూ రూపొందించిన ప్రత్యేక గీతాన్ని ముఖ్య అతిథిగా హాజరైన తహసిల్దార్ నాగార్జున తన చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమ ఆరంభంలో విద్యార్థులు ప్రదర్శించిన ఆహ్లాదకరమైన స్వాగత నృత్యం సభకు హాజరైన అతిథులను ఆకట్టుకుంది.అనంతరం విద్యార్థులు నిర్వహించిన శాసనబద్ధమైన పరేడ్,రిబ్బన్స్,రింగ్స్, శారీ యాక్టివిటీ, యోగ చాప్ ప్రదర్శనలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి.బాలబాలికలు రూపొందించిన పిరమిడ్స్, సూర్య నమస్కారాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.చిన్నారులు ప్రదర్శించిన మాస్



డ్రిల్,ఏరోబిక్స్ కార్యక్రమాలు సభలో ఉత్సాహాన్ని నింపాయి.ఈ సందర్భంగా ముఖ్య అతిథి తహసిల్దార్ నాగార్జున మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ,సహనం,జట్టు స్ఫూర్తి, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. విద్యతో పాటు శారీరక దృఢత్వానికి ప్రాధాన్యతనిస్తూ ప్రగతి పాఠశాల నిర్వహిస్తున్న ఇలాంటి కార్యక్రమాలు అభినందనీయమని ప్రశంసించారు.పాఠశాల చైర్మన్ మోర హన్మాండ్లు మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాలుగా ప్రగతి పాఠశాల విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతూ సమాజానికి సేవలందిస్తున్నదని తెలిపారు.భవిష్యత్తులో మరింత నాణ్యమైన విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రోత్సాహం కొనసాగిస్తామని చెప్పారు.పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే ప్రగతి పాఠశాల ప్రధాన లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జయశ్రీ,అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయులు,పిఈటిలు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పార్టీ ఫిరాయింపులపై న్యాయం ఎక్కడ

**- దొగ్గలి శ్రీధర్**

**సూర్య కరీంనగర్**



మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో రాత్రి రాత్రికే పార్టీలు మారిన వారికి టికెట్లు కేటాయిస్తూ గతంలో ఉన్న పార్టీకి సభ్యత్వానికి రాజీనామా చేయకుండానే రాజకీయ పార్టీలు టికెట్లు కేటాయిస్తున్నారు అని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ప్రశ్నించారు. పార్టీలో సభ్యత్వం లేని వారికి వారి భార్యలకు కూడా టికెట్ కేటాయిస్తు న్నారు. కనీస విలువలు పాటించకుండానే టికెట్లు కేటాయిస్తున్నారు ఎమ్మెల్యేలు పార్టీలు మారిన వారిని పార్టీ ఫిరాయింపుల పేరిట విచారణ ఎదుర్కొం టున్నారు కానీ కార్పొరేషన్ ఎన్నికలలో సభ్యత్వం పొందకుండానే రాజకీయ పార్టీలు తమ పబ్బం కడుక్కోవడానికి అడ్డ అడ్డదారులు తొక్కుతున్నారు. వీటన్నింటిని ఎలక్షన్ కమిషన్ గమనించాలి ఇలాంటి వారికి తగిన రీతిలో ఎలక్షన్ కమిషన్ బుద్ధి చెప్పాలని ప్రజలను కోరుతున్నాం అని అన్నారు. జెండాలు మోసే వారికి టికెట్లు ఇవ్వకుండా పార్టీలు మారిన వారికి టికెట్ ఇస్తూ జెండాలు మోసే వారికి అన్యాయం చేస్తున్నారు.ఇలాంటి రాజకీయ పార్టీలకు తగిన రీతిలో బుద్ధి చెప్పాలని ప్రజలను కోరుతున్నా అని అన్నారు.

## ఓటు హక్కు వజ్రాయుధం

**- స్వేచ్ఛగా వినియోగించుకోవాలి: ఎం.ఏ. ఖాద్రీ**

**సూర్య కరీంనగర్**



ప్రజాస్వామ్య దేశంలో ప్రతి పౌరుడు తన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎం.ఏ. ఖాద్రీ పిలుపునిచ్చారు. ఓటు హక్కు మనకు పాలకులను ఎన్నుకునే, మార్చే శక్తి కలిగిన వజ్రాయుధమని ఆయన పేర్కొన్నారు.అంబేద్కర్ సూచించిన ప్రజాస్వామ్య విలువలను గుర్తుచేస్తూ, ప్రతి ఓటరు తమ అమూల్యమైన ఓటును స్వేచ్ఛగా వినియోగించుకుని మనకు నచ్చిన నాయకులను ఎన్నుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. 100 శాతం ఓటింగ్ ద్వారా మాత్రమే ప్రజాస్వామ్య బలం పెరుగుతుందని ఖాద్రీ అన్నారు.

## మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలపై పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు.

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**




మున్సిపల్ కార్పొరేషన్ 2026 ఎన్నికల నేపథ్యంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేసినట్లు గోదావరిఖని 2 టౌన్ పిఎస్ ఇన్‌స్పెక్టర్ ఎన్. ప్రసాదరావు తెలిపారు.ఓటర్లను భయభ్రాంతులకు గురి చేసినా, డబ్బు, మద్యం లేదా ఇతర ప్రలోభాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అక్రమ మద్యం, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని చెప్పారు.ఫిబ్రవరి 9వ తేదీ సోమవారం సాయంత్రం 5 గంటలకు ఎన్నికల ప్రచారం ముగియనున్న నేపథ్యంలో ఆ తరువాత ఎటువంటి ర్యాలీలు, సభలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు.బయటి నుంచి వచ్చిన ప్రచార వ్యక్తులు సాయంత్రం 5 గంటలలోపు కార్పొరేషన్ పరిధిని విడిచివెళ్లాలని ఆదేశించారు. ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పోలీస్ శాఖ విజ్ఞప్తి చేసింది.

## డిల్లీ లో రాఘవపూర్ ఒగ్గు డోలు కళాకారుల ప్రదర్శన

**సూర్య - పెద్దపల్లి రూరల్**



దేశ రాజధాని ఢిల్లీ లో పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామానికి చెందిన ఒగ్గు డోలు యువ కళాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించనున్నారు. జాతీయ డ్రామా పాఠశాల ఆద్వర్యం లో ఢిల్లీ లో బాల్ సంఘం అనే పేరుతో యువ కళాకారులకు ఈ నెల 10 నుండి 14 వరకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనుండగా పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామ ఒగ్గు డోలు కళాకారులకు అవకాశం లభించింది. దీంతో టీం లీడర్ కుంట సదయ్య, కో టీం లీడర్ లు కుంట సదయ్య , కుంట రమేష్ తో యువ కళాకారులు ఢిల్లీ కి చేరుకున్నారు. సదయ్య తో పాటు రాఘవపూర్ , వికారాబాద్ యువ కళాకారులు పాల్గొననున్నారు. రాఘవపూర్ కి చెందిన కుంట శివ, కుంట సాత్విక్ , కుంట అశ్విత్ , జంగిలీ అశ్వంత్, రిత్విక్ తేజ, వికార బాద్ జిల్లా కు చెందిన ఒగ్గు శివ కుమార్ , నవీన్ కుమార్ , అరవింద్, నరేందర్ లు ఉన్నారు.

# వార్ వన్‌సైడే.. కరీంనగర్‌లో బీజేపీ గెలుపు ఖాయం

## - కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికలు పూర్తిగా వార్ వన్‌సైడ్‌గా మారాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. మొత్తం 66 డివిజన్లలో బీజేపీ 45 స్థానాలు గెలుచుకోవడం తథ్యం అని ధీమా వ్యక్తం చేశారు. మేయర్ పీఠం బీజేపీకి అప్పగిస్తే కరీంనగర్ ప్రజలకు రక్షణ కవచంగా నిలబడి భూకబ్జాలు, డ్రగ్స్ వ్యాపారంపై ఉక్కుపాదం మోపుతామని స్పష్టం చేశారు.మున్సిపల్ ఎన్నికల ప్రచార చివరి రోజున తీగలగుట్టపల్లి,



చింతకుంటలో జరిగిన స్ట్రీట్ కార్నర్ సమావేశాల్లో మాట్లాడిన బండి సంజయ్, డ్రగ్స్ విక్రేతల సమాచారం పోలీసులకు

తెలియజేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. పిల్లల జీవితాలను నాశనం చేస్తున్న దుర్మార్గులపై కఠిన చర్యలు తప్పవన్నారు. కేంద్రం నుంచి నిధుల వరద తీసుకొచ్చి కరీంనగర్ అభివృద్ధిని కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశాల్లో 2వ డివిజన్ అభ్యర్థి కొలగాని శ్రీనివాస్, 3వ డివిజన్ సాధినేని లావణ్య, 14వ డివిజన్ గుంజేటి శివకుమార్, 15వ డివిజన్ సోమిరెడ్డి కరుణలను గెలిపించాలని కోరారు. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సీహెచ్. విఠల్, స్థానిక నేతలు పాల్గొన్నారు.



## 23వ వార్డులో లక్ష్మీ దుర్గ జోరుగా ప్రచారం

### - ఓటర్ల మన్ననలను పొందుతున్న లక్ష్మీ దుర్గ

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మున్సిపాలిటీలోని 23వ వార్డులో బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాళిదాస్ లక్ష్మీ దుర్గ - తూర్పాటి రాజుల ప్రచారం జోరుగా చేస్తున్నారు. 23 వార్డులో బిజెపి అభ్యర్థి లక్ష్మీ దుర్గ - రాజులు ఇంటింటికి తిరుగుతూ హుజురాబాద్ పట్టణాభివృద్ధి కోసం కేంద్ర మంత్రి బండి సంజయ్ సహకారంతో నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తానని వివరిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకు ఎలాంటి నిధులు ఇవ్వలేదని, అందువల్ల కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధిస్తే ఎలాంటి నిధులు రావని, నిధులు తెచ్చే బిజెపి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని వారు కోరారు. కేవలం ప్రచారమే కాకుండా పని చేసే వారిని గుర్తించాలని, రాజకీయాల్లో యువత రావాలని మోదీ ఇచ్చిన పిలుపు మేరకు తాము రాజకీయాల్లోకి వచ్చామని, తమని ఆశీర్వదిస్తే వార్డును అభివృద్ధి చేస్తామన్నారు. 23వ వార్డులో మహిళలకు అవకాశం ఉన్నందున లక్ష్మీ దుర్గ పోటీ చేస్తుందని మీ అందరి అభిమానంతో సహకారంతో విజయం సాధిస్తామని అన్నారు. ఇంటింటికి తిరుగుతూ తాము చేసే పనులు చెబుతున్న లక్ష్మీ దుర్గ - రాజుల పట్ల ప్రజల్లో విశ్వాసం కలుగుతుండడంతో వారి విజయం సులభం అవుతుందని రాజకీయ పండితులు అంటున్నారు. హుజురాబాద్ పట్టణంలోని 23వ వార్డులో బిజెపి విజయం తథ్యం అని సర్వేలు స్పష్టం చేస్తుండడంతో బిజెపి నాయకుల్లో సంతోషం కనబడుతుంది.

## 28వ వార్డులో స్వతంత్ర అభ్యర్థి కుమార్ హల్ చల్

### - గెలుపు ధీమాలో బుర్ర కుమార్

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మున్సిపాలిటీ లోని 28వ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న బుర్ర కుమార్ విస్తృతంగా ప్రచారం చేస్తూ హల్ చల్ చేస్తుండడంతో ప్రజలు ఆయన గెలుపు ఖాయమని భావిస్తున్నారు. బుర్ర కుమార్ 28వ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా ఏసి గుర్తుకు




ఓటు వేయాలని ప్రజలను వేడుకుంటున్నారు. వికాస్ నిజమైన ప్రజాసేవకుడిని గెలిపించా లని ఆయన ఓటర్లను కోరుతున్నారు. పదవుల కోసం కాదు... తాను ప్రజాసేవ కోసం వచ్చానని వార్డులోని అన్ని వర్గాల ప్రజల మద్దతుతో తాను విజయం సాధిస్తానన్నారు. ఇప్పటికి వార్డులోని ప్రజలందరిని కలిసి వివరించానని అన్నారు. పార్టీలు కాదు.... ప్రజల సమస్యలు పరిష్కరించే వ్యక్తుల అవసరమని ఆయన వివరిస్తున్నారు. అధికారంలో ఏ పార్టీ ఉన్న ప్రజా అవసరాలు తీర్చడం కోసం ప్రభుత్వం నుండి నిధులు తీసుకొచ్చే పరిమితి ఉండాలని, సత్తా ఉండాలని ఆయన ప్రజలకు వివరిస్తున్నారు. కుమార్ ప్రచారంతో ప్రజలు సైతం కష్టపడే వారిని గెలిపించాలని భావనలో ఉన్నారు. విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్న కుమార్ ప్రజల ఆకట్టుకుం టుండడంతో ఆయన గెలుపు సులువు అవుతుందని పరిశీలకులు అంటున్నారు.

## జగిత్యాల డాక్టర్ శంకర్ కు డయాబెటిస్ ఫెలోషిప్ అవార్డు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



హైదరాబాద్‌లోని ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ లో డయాబెటిస్ ఇండియా చాప్టర్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 13 నుండి 15 వరకు జరిగే "ప్రపంచ మధుమేహ మహాసభ "లో జగిత్యాలకు చెందిన ప్రముఖ డాక్టర్ భీమనాతిని శంకర్ కు గత 48 యేళ్ళుగా జగిత్యాల లో మధుమేహ వ్యాధిగ్రస్తులకు అందిస్తున్న సేవలను గుర్తించి " డయాబెటిస్ ఫెలోషిప్ " ప్రధానం చేయనున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శంకర్ కు పలువురు బంధుమిత్రులు, సహచర వైద్యులు, కళాశ్రీ అధినేత గుండేటి రాజు అభినందనలు తెలియజేశారు.

## సిద్దిపేట-ఇల్లంతకుంట కు బస్సు పునః ప్రారంభం

**సూర్య, ఇల్లంతకుంట**



సిద్దిపేట నుండి వెంకట్రావుపల్లె మీదుగా ఇల్లంతకుంటకు ఆర్టీసీ బస్సు పునః ప్రారంభం కాగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ముస్కానీపేట సర్పంచ్ కోమటిరెడ్డి బాస్కర్ రెడ్డి,వెంకట్రావుపల్లె సర్పంచ్ చల్ల నవీన్ రెడ్డి, తిప్పాపూర్ సర్పంచ్ బిళ్ళవేణి మంజుల రమేష్,ఇల్లంతకుంట సర్పంచ్ మామిడి రాజు లు, మాజీ ఎంపిపి గుడిసె ఐలయ్య యాదవ్ లు వెంకట్రావుపల్లె, ఇల్లంతకుంట లో వేర్వేరుగా టెంకాయ లు కొట్టి ప్రారంభించారు. ఇల్లంతకుంట బస్టాండ్ ఆవరణలో సిద్దిపేట డిపో నుండి మెదటి ట్రిప్పుగా బస్ రావడం పట్ల ఇల్లంతకుంట సర్పంచ్, నాయకులు కలిసి డ్రైవర్, కండక్టర్ లను శాలువ కప్పి సన్మానించారు.రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణసహకారంతో బస్ ను నడపడం జరిగిందని, వారికి కృతజ్ఞతలు తెలిపారు. మండల ప్రజలు సద్వినియోగం చేసుకువాలని కోరారు.ఈ మండల ఎమ్మార్పిఎస్ అధ్యక్షులు మంద రాజు, ఉప సర్పంచ్ ఉమ్మెంతల సంపత్ రెడ్డి,బత్తిని శ్రీనివాస్,పున్ని రాజు, పాల్గొన్నారు.

## స్వామివారిని దర్శించుకున్న ఏసీపీ.

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆదివరాహ స్వామి ని మంచిర్యాల జిల్లా జైపూర్ ఏసీపీ ఆరే వెంకటేశ్వర్లు సోమవారం సతీసమేతంగా దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ పూజారులు స్వాగతం పలికి స్వామివారికి అభిషేకం చేయించి అర్చన చేయించారు. స్వామి వారి వద్ద ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో చింతపండు మధు, మట్ట రాజయ్య, పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా - లారీ యజమాని, డ్రైవర్‌పై కేసు

**సూర్య, ఇబ్రహీంపట్నం**



అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న లారీని పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేశారు. మల్లాపూర్ మండలం వేంపల్లి గ్రామానికి చెందిన డ్రైవర్ భూక్య వంశీ తన యజమాని ఇస్లావత్ శంకర్ ఆదేశాల మేరకు గోదావరి నది నుంచి ఇసుకను తీసుకెళ్తుండగా, సోమవారం ఉదయం ఇందిరాగాంధీ చౌరస్తా వద్ద లారీని అడ్డుకున్నారు. ఫిర్యాదు మేరకు ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై జి. నవీన్ కుమార్ హెచ్చరించారు.

## జిల్లా స్థాయి అబాకస్ పోటీల్లో శ్రీవాణి విద్యార్థుల ఘన విజయం.

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**



ఆదివారం రోజున కరీంనగర్ జిల్లా కల్లాని గార్డెన్స్‌లో 5 =.ఖ. ఒలింపియాడ్ 200 ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అబాకస్ పోటీలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో వివిధ ప్రాంతాల నుండి అనేక పాఠశాలలకు చెందిన చిన్నారులు పాల్గొన్నారు.ఈ పోటీలలో శ్రీవాణి ఉన్నత పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరచి ఉత్తమ ఫలితాలు సాధించారు.జీ. రియాన్స్ మొదటి స్థానం,డీ. గురు సాయి నందన్ మూడవ స్థానం,డీ. శ్రేహన్ నాలుగవ స్థానం, విజేతలకు బహుమతులు చీ. శ్రీనివాస్ చేతుల మీదుగా అవార్డులు ప్రశంసా పత్రాలు అందజేయబడినవి. అలాగే పోటీల్లో పాల్గొన్న ప్రతి చిన్నారికి ప్రశంసా పత్రాలు అందించారు.ఈ సందర్భంగా, సోమవారం నాడు పాఠశాల ఆవరణలో ప్రత్యేక అభినందన కార్యక్రమం నిర్వహించగా, కరస్పాండెంట్ గూళ్ల లక్ష్మణ్ కుమార్, ప్రిన్సిపాల్ గూళ్ల మానస విద్యార్థులను అభినందించి, భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. గెలుపొందిన విద్యార్థులను ఇతరులు ఆద ర్శంగా తీసుకోవాలని సూచించారు.విద్యార్థులను ఈ విధంగా ప్రోత్సహి స్తున్న పాఠశాల యాజమాన్యానికి తల్లిదండ్రులు తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ గూళ్ల లక్ష్మణ్ కుమార్ , ప్రిన్సిప ాల్ గూళ్ల మానస , ఇంచార్జ్ అశోక్ , ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బండి సంజయ్ పై పోలీసులకు కాంగ్రెస్ పిర్యాదు

**సూర్య, కరీంనగర్**



కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు మరియు ఎంఐఎం పార్టీ నాయకులకు మధ్య వంద కోట్ల ఒప్పందం కుదిరిందని చేసిన ఆరోపణలపై విచారణ జరిపించాలని కోరుతూ నేడు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి వన్ టౌన్ సిఐకి ఫిర్యాదు చేసారు.ఆయన వెంట జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేష్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ రాజశేఖర్ ,నాయకులు ఆకారపు భాస్కర్ రెడ్డి ఉన్నారు.

## వార్డు సమగ్ర సమగ్రాభివృద్ధి లక్ష్యం

### - 12వ వార్డులో బిజెపి అభ్యర్థి శ్రీధర్ విస్తృత ప్రచారం

**సూర్య, హుజురాబాద్:**

హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు సమగ్రాభివృద్ధి, ప్రజా సంక్షేమమే తన లక్ష్యం, ధ్యేయమని బిజెపి 12వ వార్డు అభ్యర్థి కూరమీల శ్రీధర్ సోమవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. సోమవారం ఆయన వార్డులో తన అభిమానులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు అవకాశం కల్పిస్తే వార్డు సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు. కేంద్ర ప్రభుత్వం, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సహాయ, సహకారంతో వార్డును హుజురాబాద్ లోనే అత్యుత్తమ వార్డుగా తీర్చిదిద్దడానికి నిరంతరం శ్రమిస్తానన్నారు. వార్డు అభివృద్ధి కోసం కమిట్ మెంట్ తో పని చేస్తానని, జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో తనను ఆశీర్వదించి గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ కు ఎన్నికల బుద్ధి చెప్పాలన్నారు. ప్రజాబలంతో తాను విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు.

## బేగంపేటలో ముగిసిన హజ్రత్ బాబా ఉర్సు ఉత్సవాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



బేగంపేటలోని హజ్రత్ బాబా దర్గా వద్ద నిర్వహించిన వార్షిక ఉర్సు ఉత్సవాలు భక్తుల నడుమ సోమవారం ఘనంగా ముగిసినట్లు దర్గా చైర్మన్ కట్ల శ్రీనివాస్ తెలిపారు. ఉర్సు సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు, ఫాతేహా కార్యక్రమాలు నిర్వహించగా, వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఉత్సవాల్లో భాగంగా ఖవ్వాలి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. భక్తులకు లంగర్ ఏర్పాటు చేయగా, సేవా కార్యక్రమాలు సజావుగా కొనసాగాయి. ఉర్సు ఉత్సవాల ముగింపు సందర్భంగా దర్గా కమిటీ సభ్యులు, స్థానిక పెద్దలు పాల్గొని శాంతి, సౌభ్రాతృత్వ సందేశాన్ని ప్రజలకు చేరవేశారు.

# గోద్రేజ్ ఆగ్రోవెట్ కొత్త కీటక నాశిని 'TAKAI' విడుదల

**సూర్య కరీంనగర్**

భారత్‌లోని ప్రముఖ వైవిధ్యభరితమైన అగ్రి-బిజినెస్ సంస్థలలో ఒకటైన గోద్రేజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ (గోద్రేజ్ ఆగ్రోవెట్), వరి పంట కోసం అభివృద్ధి చేసిన సరికొత్త కీటక నాశిని టకాయ్ (TAKAI)ని విడుదల చేసింది. జపాన్‌కు చెందిన ఐఎస్‌కే సంస్థ అభివృద్ధి చేసిన సైక్లాప్రిన్ (CyclaprynTM) టెక్నాలజీతో రూపొందిన టకాయ్, వరిలోని ప్రధాన తెగుళ్లైన కాండం తొలిచే పురుగు, ఆకు ముడత పురుగులపై సమర్థవంతంగా పనిచేస్తుంది. దీనిని నాట్లు వేసిన 15-30 రోజుల తర్వాత (DAT) ఒకసారి, మళ్లీ 40-60 రోజుల తర్వాత (డాటా) 160 మి.లీ మోతాదులో వాడితే, వరి పంటకు సుదీర్ఘ కాలం పాటు రక్షణ లభిస్తుంది. మొక్కజొన్న, మిరప, క్యాబేజీ, సోయాబీన్, శనగ, చెరకు పంటలలో కూడా టకాయ్ వినియోగానికి సంబంధించి లేబుల్ అనుమతులు పొందే ప్రక్రియలో కంపెనీ ఉంది.తీవ్రస్థాయిలో కాండం తొలిచే పురుగు ఆశించినప్పుడు 30% నుండి 40% వరకు దిగుబడి నష్టం వాటిల్లుతుంది. అదేవిధంగా ఆకు ముడత పురుగు ఉధృతి వల్ల 20% నుండి 30% వరకు దిగుబడి తగ్గే అవకాశం ఉంది. ఇవి తరచూ పంట ప్రారంభ, మధ్య దశలలో దాడి చేస్తాయి, ఆ సమయంలో వీటిని గుర్తించి తక్షణమే నివారణ చర్యలు చేపట్టడం సవాలుతో కూడుకున్న పని. ఈ కారణాల వల్ల, భారత్ 150.18 మిలియన్ టన్నుల ఉత్పత్తితో ప్రపంచంలోనే అతిపెద్ద వరి ఉత్పత్తిదారుగా ఉన్నప్పటికీ, హెక్టారుకు సగటు దిగుబడి మాత్రం 2.9 టన్నుల వద్దే తక్కువగా ఉంది. ఇది ప్రపంచ అత్యుత్తమ దిగుబడి అయిన 5 టన్నులు/ హెక్టారుతో పోలిస్తే చాలా తక్కువ.గోద్రేజ్ ఆగ్రోవెట్ ఎండీ, సీఈఓ సునీల్ కటారియా మాట్లాడుతూ, "భారతీయ వరి రైతు విజయం అనేది సమర్థవంతమైన తెగుళ్ల నివారణపైనే ఆధారపడి ఉంటుంది. టకాయ్ ద్వారా మేము వరి రైతులకు తమ పంటలను తెగుళ్ల నుండి రక్షించుకునేలా చేయడమే కాకుండా, వేగవంతమైన నియంత్రణను, సుదీర్ఘ కాలం పాటు పని చేసే పరిష్కారాన్ని అందిస్తున్నాం. తద్వారా పంట ఆరోగ్యం మెరుగుపడుతుంది" అని తెలిపారు.

ఆయన ఇంకా మాట్లాడుతూ.. "గోద్రేజ్ ఆగ్రోవెట్ వద్ద మా లక్ష్యం, మన రైతులు ఎదుర్కొంటున్న పర్యావరణ మరియు మార్కెట్ సవాళ్లను పరిష్కరించే పంట రక్షణ మార్గాలను అందించడం. టకాయ్ లాంచ్ మా వ్యూహానికి అనుగుణంగా ఉంది. మా పరిశోధన నైపుణ్యం, క్షేత్రస్థాయిలో మాకున్న పటిష్టమైన నెట్‌వర్క్ ద్వారా కీలకమైన పంటల విషయంలో మా పోర్ట్‌ఫోలియోను బలోపేతం చేస్తున్నాం. ఇది రైతులకు సాధికారత నివ్వడమే కాకుండా, వారి కుటుంబాల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరుస్తుంది" అని వివరించారు. ఖరీఫ్, రబీ, వేసవి కాలాల్లో సాగు చేసే వరి పంట, వెచ్చని, తేమతో కూడిన మరియు నీరు నిలిచి ఉండే పరిస్థితులలో పెరుగుతుంది. ఇది ఏడాది పొడవునా తెగుళ్లు ఆశించడానికి అనుకూలమైన వాతావరణం. నాట్లు వేసిన 15-30 రోజుల మధ్య ఉండే కీలకమైన ప్రాథమిక దశలో (వెజిటేటివ్ స్టేజ్), కాండం తొలిచే పురుగు మొక్కను దెబ్బతీస్తుంది, దీనిని ప్రారంభంలో గుర్తించడం రైతులకు చాలా కష్టమవుతుంది. ఆ తర్వాత 40-60 రోజుల పునరుత్పత్తి దశలో, కాండం తొలిచే పురుగుతో పాటు ఆకు ముడత పురుగు కూడా మొక్కపై దాడి చేస్తాయి. ఆకు ముడత పురుగు ఆకులను మడిచి కణజాలాన్ని తినడం వల్ల మొక్క కిరణజన్య సంయోగక్రియ జరిపే సామర్థ్యం తగ్గి పంట ఎదుగుదల దెబ్బతింటుంది. ఈ నష్టాన్ని నివారించడానికి, పంట 15-30 రోజుల వయస్సులో ఉన్నప్పుడు ఒకసారి, తిరిగి 40-60 రోజుల దశలో మరొకసారి 160 మి.లీ మోతాదులో టకాయ్ (గాఢతా×)ని వాడాలి.టకాయ్ విడుదలను ఉద్దేశించి గోద్రేజ్ ఆగ్రోవెట్ క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సీఈఓ ఎన్.కె.రాజవేలు మాట్లాడుతూ, "మేం నిర్వహించిన ప్రీ-లాంచ్ సర్వేలో 77 శాతం మంది వరి రైతులు వేగవంతమైన తెగుళ్ల నియంత్రణ, సుదీర్ఘ కాలం పాటు ఉండే ప్రభావం మరియు మెరుగైన పంట ఆరోగ్యాన్ని కోరుకుంటున్నట్లు వెల్లడైంది. అందుకే జపాన్‌కు చెందిన ISK సంస్థతో భాగస్వామ్యం కుదుర్చుకొని భారతీయ రైతుల కోసం టకాయ్‌ను




అందుబాటులోకి తెస్తున్నాము. సైక్లాప్రిన్ సాంకేతికతతో పనిచేసే ఇది, పురుగులు ఆహారం తీసుకోకుండా తక్షణమే అడ్డుకోవడంతో పాటు సుదీర్ఘ కాలం పాటు తెగుళ్లను అదుపులో ఉంచుతుంది. ఈ విధానం తెగుళ్ల ఉధృతిని తగ్గించి, రైతులు పెట్టుబడి ఖర్చులను తగ్గించుకోవడంలో, స్థిరమైన మరియు నాణ్యమైన అధిక దిగుబడులను సాధించడంలో సహాయపడుతుంది. ఇప్పటికే మొక్కజొన్న, మిరప, క్యాబేజీ, సోయాబీన్, శనగ, చెరకు పంటల్లో కూడా దీని వినియోగానికి అనుమతులు రాబోతున్న నేపథ్యంలో, మారుతున్న వ్యవసాయ పరిస్థితుల్లో ఉత్పాదకతను పెంచడానికి మరియు రైతు కుటుంబాలకు అండగా నిలవడానికి టకాయ్ కీలక పాత్ర పోషిస్తుందని మేం నమ్ముతున్నాం" అని పేర్కొన్నారు.ఇవాళ విడుదల చేసిన టకాయ్, గత ఏడాది విడుదల చేసిన మొక్కజొన్న కలుపు నాశిని అషితాక (ASHITAKA) ద్వారా, గోద్రేజ్ ఆగ్రోవెట్ తన నిబద్ధతను పునరుద్ఘాటించింది. ఆవిష్కరణలు, రైతు అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తులను అభివృద్ధి చేయడం ద్వారా మరింత ఉత్పాదకత కలిగిన, స్థితిస్థాపకత గల, స్థిరమైన వ్యవసాయ పర్యావరణ వ్యవస్థను నిర్మించడానికి కంపెనీ కృషి చేస్తోంది.

## పోలింగ్ రోజున పబ్లిక్ హాలిడే

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ నిర్వహించే కేంద్రాల్లో ఈ నెల 10, 11 తేదీల్లో (పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు) సెలవు ప్రకటించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పోలింగ్ కేంద్రాలుగా ఉన్న విద్యా సంస్థలు, కార్యాలయాలకు ఈ సెలవు ఉంటాయని పేర్కొన్నారు.చట్ట ప్రకారం ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, కార్పొరేషన్లు, సంస్థల ఉద్యోగులు, సిబ్బంది ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ రోజున (ఈ నెల 11న) సెలవు వర్తిస్తుందని కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి ప్రకటనలో పేర్కొన్నారు.

## మామిడిపల్లిలో బ్యాంక్ అవగాహన సదస్సు

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలో బ్యాంక్ ఆఫ్ బరోడా కనగర్తి బ్రాంచ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. బ్యాంక్ మేనేజర్ కమలాకర్ ప్రజలకు బ్యాంకింగ్ సేవలు, ప్రభుత్వ పథకాలు, డిజిటల్ లావాదేవీలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పొన్నాల లక్ష్మారెడ్డి, పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి ముదాం సతీష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ఎజెండాగా మచ్చలేని నాయకుడిగా నారాయణ

**- బీజేపీ చైర్మన్ అభ్యర్థిగా ప్రచారంలో దూసుకెళ్తున్న మచ్చ నారాయణ**

**సూర్య,రాయికల్**




రాయికల్ పట్టణ అభివృద్ధే ధ్యేయంగా మచ్చలేని నాయకుడిగా బీజేపీ బల పర్చిన అభ్యర్థిగా మచ్చ నారాయణ ప్రచారం లో దూసుకెళ్తున్నారు.బిజెపి చైర్మన్ అభ్యర్థిగా రంగంలోకి దిగి వాడవాడల్లో ప్రచారం నిర్వహిస్తూ ప్రజాదారణ పొందుతున్నారు రాయికల్ పట్టణ చైర్మన్ సీటు జనరల్ కావడంతో బలమైన కేడర్ ఉన్న బిజెపికి నాయకుడిగా మచ్చ నారాయణను అధిష్టానం ఎంపిక చేసింది కాగా 8వ వార్డు కౌన్సిలర్‌గా పోటీ చేస్తూ,మున్సిపల్ చైర్మన్ రేసులో ముందంజలో ఉన్నారు. గతంలో మేజర్ గ్రామపంచాయతీగా ఉన్న రాయికల్ పట్టణంలో సర్పంచ్ గా గెలుపొంది పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దారు.ఇరుకుగా ఉన్నటువంటి రోడ్లను డబుల్ రోడ్డు చేసి పట్టణ అభివృద్ధికి బాటలు వేశారు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థిగా ఎనిమిదో వార్డులో పోటీ చేస్తూ ప్రచారంలో దూసుకెళ్తున్నారు.చెన్నకేశవ నాతో ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్ది రాయికల్ పట్టణ విశిష్టతను రాష్ట్రవ్యాప్తంగా తెలియజేశారు.రాయికల్ పట్టణంలో బస్ షెల్టర్ నిర్మాణం,మినీ స్టేడియం ఏర్పాటు,రింగ్ రోడ్డు నిర్మాణం, మాదిగకుంట సుందరీకరణం,ప్రతి వార్డుల మౌలిక సదుపాయాల కల్పన,శాశ్వత అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు,అనాథ వృద్ధుల కోసం వృద్ధాశ్రమం, యువకుల కోసం వ్యాయామశాల,ఎస్సీ ఎస్టీ వసతి గృహాల ఏర్పాటుకు కృషి చేస్తానని ఎన్నికల మేనిఫెస్టోతో ముందుకెళ్తూ ప్రజ నాయకుడిగా దూసుకుపోతున్నారు.నిస్వార్థ సేవకుడిగా రాయికల్ పట్టణ అభివృద్ధే ధ్యేయంగా ముందుకెళ్తూ ప్రజలలో మచ్చలేని నాయకుడిగా పేరు పొందిన మచ్చ నారాయణ విజయం తథ్యమని పట్టణ ప్రజలు తెలుపుతున్నారు.

## బట్టపల్లిలో ఆర్.బీ.ఐ ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు

**సూర్య సారంగాపూర్**



సారంగాపూర్ మండలంలోని బట్టపల్లి గ్రామంలో సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం సారంగాపూర్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో బాగంగా బ్యాంకులు అందిస్తున్న సేవల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్, మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కే.వై.సి చేసుకోవాలని, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని బ్యాంకులు అందిస్తున్న సేవల గురించి వివరించారు. పీఎం ఎస్బివై, పిఎంజెజెబివై, ఏపివైలు ప్రతి ఒక్కరు చేసుకోవాలని అన్నారు. బ్యాంకులు అందిస్తున్న సేవలపైన ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సారంగాపూర్ టీ.జీ.బి బ్యాంక్ మేనేజర్ వెంకట్ రెడ్డి, సర్పంచ్ మర్రిపెల్లి అశ్విని, లిటరసీ అధికారులు విజయ్ కుమార్, వనజ, సౌజన్య, ఉప సర్పంచ్ దాసరి రాజయ్య, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం అండతో అభివృద్ధి చేస్తాము

**- ప్రచారంలో ముందున్న పిప్పోజీ సునీత మహేందర్**

**సూర్య, రాయికల్**



కాంగ్రెస్ ప్రభుత్వం, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అండతో వార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఆరవ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి పిప్పోజీ సునీత మహేందర్ బాబు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు.వార్డులో నెలకొన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తామని అందరికీ అందుబాటులో ఉండి సేవ చేస్తామని సునీత ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నారు.కాగా సునీత భర్త మహేందర్ బాబు ఆర్ఎంపి వైద్యులుగా గతంలో ఎంపీటీసీగా పనిచేసి రాయికల్‌లో పలు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు.గత మున్సిపల్ పాలకవర్గంలో కో ఆప్షన్ మెంబర్‌గా పనిచేసి ప్రభుత్వ పథకాలు ప్రజల అందేలా కృషి చేస్తారు.ఈ నేపథ్యంలో ఆట్టి వార్డులో ప్రస్తుతం మహిళకు స్థానం రిజర్వుకాగా మహేంద్ర బాబు తన భార్య సునీతను రంగంలోకి దించి కాంగ్రెస్ టికెట్ సాధించి విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు.ప్రజలు సైతం సునీత మహేందర్ కు అండగా నిలుస్తూ,ప్రచారంలో పాల్గొంటూ ముందు వరసలో ఉన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో విజయం సునీతని వరిస్తుందని కాలనీవాసులు ఆశీర్వదిస్తున్నారు.

## మేరా యువ భారత్

## దక్షిణ కన్నడ - కర్ణాటక క్యాంప్‌కి ఎంపికైన యువకుడు

**సూర్య, వీణవంక**



భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ, మై భారత్ కర్ణాటక రాష్ట్రం మంగుళూరులో ఈ నెల 12 నుండి 16 వరకు వారం రోజులు పాటు జరిగే ఐవైఎక్స్ఈపి క్యాంప్‌కి తెలంగాణ రాష్ట్రం పలువురు ఎంపిక కాగా వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన దూలం సురేష్ ఎంపికైనట్లు, అలాగే ఈ క్యాంప్‌కి జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించనున్నట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లా యువ అధికారి ఎం.వెంకట రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. సురేష్ ఎంపిక పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సురేష్‌ను యువజన సంఘం అధ్యక్షుడు కర్రె నాని, దూలం నరేష్ తో పాటు యూత్ సభ్యులు, పలువురు అధికారులు, నాయకులు అభినందించారు.

## ముగిసిన సిఎం కప్ క్రీడలు

**సూర్య, హుజూరాబాద్**



హుజూరాబాద్ మండలం చెల్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో సోమవారం సిఎం కప్ క్రీడలు ముగిశాయి. ఈ క్రీడల్లో వాలీబాల్ బాలల విభాగంలో హుజూరాబాద్ జట్టు మొదటి స్థానం, వీణవంక జట్టు రెండవ స్థానం పొందాయి. బాలికల విభాగంలో హుజూరాబాద్ జట్టు మొదటి స్థానం, ఇల్లందకుంట జట్టు రెండవ స్థానం పొందాయి. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వంతడుపుల కస్తూరి, పాఠశాల ఇంచార్జీ హెచ్ఎం పి. మమత, ఎస్జిఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరి చిరుత శ్రీనివాస్, వివిధ మండలాల ఎస్జిఎఫ్ కార్యదర్శులు, పిడి, పిఈటీలు పాల్గొన్నారు.

### ఊసరవెల్లి రాజకీయాలు కాదు

# ఊరి అభివృద్ధి చేసే వారిని గెలిపించండి

## - ఊసరవెల్లి రాజకీయాలు కాదు ఊరి అభివృద్ధి చేసే వారిని గెలిపించండి
## - రాయికల్, జగిత్యాల బిఆర్ఎస్ జెండా ఎగురుతుంది

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, అభ్యర్థుల తో కలిసి జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్,మాజీ మంత్రి రాజేశం గౌడ్ మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జడ్పీ మాజీ చైర్పర్సన్ మాట్లాడుతూ రాయికల్ పట్టణంలో మున్సికల్ లో పోటీ చేస్తున్న 12 వార్డు అభ్యర్థుల్లో పది మంది అభ్యర్థులు గతంలో పనిచేసిన అనుభవం, వార్డు ప్రజలకు చేసిన సేవ అభివృద్ధితో మళ్ళీ తిరిగి వారిని కౌన్సిలర్ గా గెలిపిస్తామని ప్రజల స్వచ్ఛందంగా చెబుతున్నారని అన్నారు.పదిమంది అభ్యర్థుల పైన ఏ ఒక్కరి పైన కూడా అవినీతి మరకలేదని ప్రజలకు ప్రభుత్వానికి సేవకులుగా పనిచేశారని అన్నారు. రాయికల్ పట్టణ ప్రజలు మరొకసారి కూడా బిఆర్ఎస్ అభ్యర్థులకు పట్టం కడతారని,తప్పకుండా రాయికల్ పట్టణం పై గులాబీ జెండా ఎగురుడం ఖాయమని అన్నారు.అధికారంలో ఉన్న వారికే ఓట్లేస్తే పనులు జరుగుతాయని ఒక అపోహ అని,అది సుద్ద తప్పు మున్సిపల్ కు వచ్చే నిధులకు ఎమ్మెల్యేకు



ఎలాంటి సంబంధం ఉండదని అన్నారు.కేంద్ర మెడలు వంచి తెలంగాణ సాధించిన కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల్ని కౌన్సిలర్గా గెలిపిస్తే రాయికల్ పట్టణం మరింత అభివృద్ధి జరుగుతుందని అన్నారు.15 ఫైనాన్స్ నిధులు నేరుగా మున్సిపల్ అకౌంట్ లోకి వస్తాయని అన్నారు.చైర్మన్, కౌన్సిలర్ల ఏకబి ప్రాయం తో ఆ నిధులను తీర్మానం చేసుకొని పనులు చేసుకోవచ్చని అన్నారు.కెసిఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి రాయికల్ పట్టణంలో కనిపిస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు అయినా కూడా ఒక్క అభివృద్ధి పని కూడా చేయలేదు అని అన్నారు.అధికారం కోసం అవకాశం కోసం కండువా మార్చిన నాయకులకు ఓట్లతో తగిన బుద్ధి చెప్పి బిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించలని అన్నారు.ఇక్కడున్న బిఆర్ఎస్ నాయకులకు అభ్యర్థులు ఎన్నో ప్రబోలబాలకు గురిచేసిన కూడా గులాబీ కండువా వీడలేదని అన్నారు. నియోజకవర్గంలో,మండలంలో ఊసరవెల్లి రాజకీయాలు చేసే వ్యక్తులను కాకుండా ఊరి అభివృద్ధిని చేసే వ్యక్తులను గెలిపించాలని ఆమె కోరారు.కార్యకర్తలకు ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చిన వారిని కడుపులో పెట్టి చూసుకుంటామని అన్నారు. కెసిఆర్ కారు గుర్తుపై ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అనిల్ కుమార్,పార్టీ చైర్మన్ అభ్యర్థి కట్కం రవి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు మరంపెల్లి రాణి సాయి కుమార్, ఉదయ శ్రీ, రాయికల్ మండల అధ్యక్షుడు బర్కాం మల్లేష్,పార్టీ అభ్యర్థులు కైరం రమణ, కన్నాక మహేందర్,సౌజన్య శ్రీధర్ రెడ్డి, వల్ల కొండ సంధ్య,మజిద తబస్సుం,ఎలిగేటి లతికా, బొడసు నవీన్,శ్రీరాములు సువర్ణ సత్య నారాయణ, పెండల వనిత,సాయి కుమార్,సిర్ప సంతోష్, పార్టీ పట్టణ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గెలుపు బాటలో స్వతంత్ర అభ్యర్థులు.....?

## - ప్రచారంలో వారికే ఆదరణ - ఆపిల్ గుర్తు వైపు మొగ్గు చూపుతున్న ఓటర్లు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల పట్టణంలోని పలు వార్డుల్లో స్వతంత్ర అభ్యర్థుల హవా కొనసాగుతున్నట్టు సమాచారం. పట్టణంలోని 50 వార్డులకు గాను బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ 35 మంది అభ్యర్థులకు కాంగ్రెస్ పార్టీ టికెట్లు కేటాయించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ మంత్రి జీవన్ రెడ్డి 15 మంది అభ్యర్థులకు టికెట్లు కేటాయించారు. అయితే దశాబ్దాల తరబడి కాంగ్రెస్ జెండా మోసి టికెట్లు దక్కని ఆశావహులు స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో నిలిచారు. అయితే ప్రజలతో మమేకమై నిత్యం వార్డులో అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపి టికెట్ దక్కకుండా స్వతంత్ర అభ్యర్థులుగా పోటీలో ఉన్న పలువురు ప్రధాన పార్టీల అభ్యర్థులతో పోటీ పడి గెలుపు బాటలో ఉన్నట్టు తెలుస్తుంది. పట్టణంలోని 12 వ వార్డు స్వతంత్ర అభ్యర్థి వొద్ది రాజా రామ్మోహన్ రావు భార్య శ్రీలత సిట్టింగ్ కౌన్సిలర్ కాగా





వార్డును విశేష అభివృద్ధి చేసి చూపారు. ఈ వార్డులో జిల్లా కలెక్టర్ కార్యాలయం, ఎస్పీ కార్యాలయం పలు ముఖ్య శాఖల కార్యాలయాలు, మాతా శిశు ఆరోగ్య కేంద్రం, మెడికల్, నర్సింగ్ కళాశాలలు ఉన్నాయి. జగిత్యాలలో అతి ముఖ్యమైన వార్డుగా పిలుచుకునే ఈ వార్డులో స్థానికుడు, వార్డును అంటిపెట్టుకుని ఉండే రాజా రామ్మోహన్ రావు కాంగ్రెస్ టికెట్ ఆశించినా దక్కకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచాడు. ప్రచారంలో వాడవాడల జన నీరాజనం అందుకుని గెలుపు బాటలో ఉన్నాడని స్థానిక ఓటర్లు చర్చించుకుంటున్నారు. పట్టణంలోని 41 వ వార్డు కృష్ణా నగర్ లో స్వతంత్ర అభ్యర్థి చెట్ పెల్లి విజయ్ ప్రచారంలో దూసుకుపోతూ గెలుపుబాటలో ఉన్నట్టు వార్డులో చర్చ కొనసాగుతుంది. ప్రజల కష్టాల్లో వెన్నంటి ఉండి భక్తి భావం, ప్రజల పట్ల గౌరవ మర్యాదలు ఉన్న చెట్ పెల్లి విజయ్ కి వార్డులో రోజురోజుకి ఆధరణ పెరుగుతుందని చర్చ కొనసాగుతుంది. విజయ్ కి ఆపిల్ గుర్తు కేటాయించగా ఆ గుర్తు వైపు ఓటర్లు మొగ్గు చూపి కౌన్సిలర్ గా గెలిపించుకోవడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. వీరిద్దరు అభ్యర్థులకు ఆపిల్ గుర్తు కేటాయించడం యాదృచ్ఛికమే అయినప్పటికీ ఈ రెండు వార్డుల్లోనూ ఆపిల్ గుర్తు కేటాయించిన అభ్యర్థులు గెలవనున్నట్టు జోరుగా ప్రచారం జరుగుతుంది.

# పోలీసుల విస్తృత తనిఖీలు

## - 163 సెక్షన్ అమలు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మున్సిపల్ రెండవ సాధారణ ఎన్నికలను పురస్కరించుకొని సోమవారం హుజురాబాద్ పట్టణంలో వాహనాలను హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి ఆధ్వర్యంలో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించగా జిల్లా అడిషనల్ ఎస్పీ వెంకట రమణ సందర్శించి పరిశీలించారు. పోలీస్ కమిషనరేట్ ఉత్తర్వుల ప్రకారం ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి చేపట్టవలసిన చర్యల గురించి ఏసిపికి వివరించారు. ఈ సందర్భంగా ఆయన పోలీసులు నిర్వహిస్తున్న తనిఖీలను ఆయన పరిశీలించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి, నియమ, నిబంధనలు, ఖచ్చితంగా అమలు జరగడానికి పోలీసులు శక్తివంచన లేకుండా పనిచేయాలని అన్నారు. సోమవారం సాయంత్రంతో రాజకీయ పార్టీల ప్రచారాలు ముగుస్తుండడంతో పోలీసులు తనిఖీలను చేపట్టారు. ఈ సందర్భంగా ఏసిపి వాసంశెట్టి మాధవి మాట్లాడుతూ... ప్రచారం ముగిసినందున ఓటర్లను ప్రలోభ పెట్టడానికి మద్యం తరలించడం, ఓటర్ల ఆకట్టుకోవడానికి బహుమతులు, ఇతర వస్తువులు తరలించడాన్ని అరికట్టడానికి తనిఖీలు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఎలాంటి రసీదు లేకుండా, ఆధారాలు లేకుండా, డబ్బు దొరికితే సీజ్ చేయడం జరుగుతుందని ఆమె అన్నారు. ప్రచారం ముగిసినందున 163 బిఎంఎస్ సెక్షన్ అమలు పరుస్తున్నట్లు ఆమె తెలిపారు. నలుగురు కన్నా ఎక్కువ మంది గుమిగుడి ఉండరాదని అన్నారు. ప్రచార రథాలు ఎక్కడ తిరగరాదని, అనుమతి పూర్తయిన తర్వాత ఏ రాజకీయ పార్టీ ప్రచార రథం ప్రచారం నిర్వహించిన సీజ్ చేయడం జరుగుతుందన్నారు. హుజురాబాద్ పట్టణంలో పాత సూపర్ బజార్ చౌరస్తా వద్ద, అంబేద్కర్ చౌరస్తా వద్ద, సిర్సపల్లి క్రాస్ రోడ్ తో పాటు పలు ప్రాంతాల్లో పోలీసులు సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాల పత్రాలు పరిశీలించారు. ఈ తనిఖీల్లో హుజురాబాద్ టౌన్ సిఐ టి. కరుణాకర్, ఎస్ఐ యూనస్ అలీ, పలువురు పోలీసులు పాల్గొన్నారు.



## చొప్పదండి మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా...

**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య చొప్పదండి**



చొప్పదండి మున్సి పల్‌కు అత్యధిక నిధులు తీసుకువచ్చి చొప్పదండి మున్సిపల్‌ను అన్ని రకా లుగా అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. చొప్పదండి పట్టణంలో సోమవారం నిర్వహించిన ఎన్నికల ప్రచార స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతు పట్టణంలో మినీ స్టేడియం నిర్మాణానికి, కుడి చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా తీర్చిదిద్దుతానని ఆయన హామీ ఇచ్చారు. గుమ్లాపూర్‌లో జరిగిన సీఎం రేవంత్ రెడ్డి సభలో చొప్పదండి మున్సిపల్ అభివృద్ధికి కావలసిన పనుల వివరాల జాబితాను ముఖ్యమంత్రికి అందజేశానని, చొప్పదండిని అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఈ నెల 11 వ తేదీన జరిగే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులందరికీ ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

## తెలంగాణ గ్రామీణ బ్యాంకు గర్శకుర్తి శాఖ ఆధ్వర్యంలో ఆచంపల్లి గ్రామంలో అవగాహన

**సూర్య గంగాధర**



గంగాధర మండలం ఆచంపల్లి గ్రామం ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల సందర్భంగా తెలంగాణ గ్రామీణ బ్యాంకు గర్శకుర్తి శాఖ ఆధ్వర్యంలో ఆచంపల్లి గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు-గర్శకుర్తి శాఖ అసిస్టెంట్ మేనేజర్ మెరుగు ప్రవీణ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఆర్థిక అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఖజ ప్రాముఖ్యత, సైబర్ మోసాల నివారణ, బీమా సేవలు, వివిధ ప్రభుత్వ పథకాలపై ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా పాటలు పాడుతూ అవగాహన కల్పించారు. కార్యక్రమానికి గ్రామ ప్రజలు, మహిళలు, యువత ఉత్సాహంగా పాల్గొని ఆసక్తిగా వినిపించారు.ఈ కార్యక్రమంలో ఆచంపల్లి గ్రామ సర్పంచ్ ఆరె తేజశ్రీ, పంచాయతీ సెక్రటరీ స్వప్న, వార్డ్ మెంబర్లు, మహిళా సంఘాల అధ్యక్షులు, యువకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తెలంగాణ గ్రామీణ బ్యాంకు అందిస్తున్న సేవలను అభినందిస్తూ, ఇలాంటి అవగాహన కార్యక్ర మాలు మరింతగా నిర్వహించాలని కోరారు.

## జిల్లా స్థాయి అబాకస్, వేదిక్ గణితంలో సురభి కాన్వెంట్ విద్యార్థులు

**సూర్య గంగాధర**

గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలోని సురభి కాన్వెంట్ హైస్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయిలో నిర్వహించిన అబాకస్, వేదిక్ గణిత పోటీలలో విశేష ప్రతిభ కనబరిచి ప్రథమ, తృతీయ బహుమతులు సాధించిన్నట్లు పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్. వీరేశం తెలిపారు. రైసింగ్ నాలెడ్జ్ ఎడ్యుటెక్ సొల్యూషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలలో జిల్లా నలుమూలల నుంచి అనేక పాఠశాలల విద్యార్థులు పాల్గొనగా, సురభి విద్యార్థులు తమ మేధస్సు, వేగవంతమైన గణన నైపుణ్యంతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు.ఈ సందర్భంగా సోమవారం పాఠశాల ఆవరణలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ వీరనర్సయ్య గెలుపొందిన విద్యార్థులను అభినందించి మెమొంటోలు, సర్టిఫికెట్లు అందజేశారు. వారు మాట్లాడుతూ అబాకస్, వేదిక్ గణితం విద్యార్థుల్లో ఏకాగ్రత, ఆలోచనా శక్తి, వేగవంతమైన లెక్కల సామర్థ్యాన్ని పెంపొందిస్తాయని, భవిష్యత్తులో మరిన్ని పోటీల్లో పాల్గొని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థుల విజయంపై హర్షం వ్యక్తం చేశారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది గుండు సున్నా.. ఒక్క అభివృద్ధి చేయని కాంగ్రెస్కు ఓటు వేయద్దు...

**- రూ.200 ఉన్న పెన్షన్ పెంచి రూ.2000 రూపాయలు ఇచ్చిన మా బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఓటు వేయండి**

**-నిజామాబాద్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల...**

**సూర్య ఇందూరు**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మిర్చి కాంపౌండ్ మార్వాడి గల్లీ 34వ డివిజన్లో కార్పొరేటర్ అభ్యర్థి నీతా అర్జున్ రాథోడ్ మద్దతుగా కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల హాజరై మాట్లాడుతూ...రెండున్నర సంవత్సర కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండి చేసింది ఏమీ లేదు. ఏమి చేసిందో చెప్పండి. బిజెపి ఎమ్మెల్యేగా ఉండి రెండు సంవత్సరాలు ఏ అభివృద్ధి పనులు చేశావో ప్రజలకు చెప్పాలి. బస్తీల్లో కరెంటు పోయి చీకటి అయితే. చందాలు వేసుకొని బల్బులు కొనుక్కోమని చెప్తున్నారు. ఇందుకేనా మీకు ఓటు వేసింది. ప్రజలు నిన్ను నమ్మి ఓటు వేసినందుకు. కచ్చితంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం మీకు ఉంది అర్బన్ ఎమ్మెల్యే ముఖ్యమంత్రి కేసీఆర్ రూ. 200 పెన్షన్ నుంచి



రూ. 2000 పెన్షన్ చేస్తే.. రేవంత్ రెడ్డి రూ. 4000 పెన్షన్ ఇస్తానని చెప్పి నమ్మించి మోసం చేసి ఓట్లు దండుకున్నారు. అర్బన్ ఎమ్మెల్యేగా గెలిచి ఒక్క అభివృద్ధి పని చేయకుండా మా ప్రభుత్వం అధికారంలో లేదని చెప్తున్నావు. మరి మేయర్ గెలిస్తే అధికారం ఎలా వస్తుంది. నిజామాబాద్ నగరంలో నూతన కలెక్టరేట్, ఐటీ హబ్, మున్సిపల్ భవనం నిర్మించింది బిఆర్ఎస్ ప్రభుత్వమే ఆడబిడ్డలకు స్కూటీలు ఇస్తానని చెప్పి మోసం చేసిన రేవంత్ రెడ్డికి ఓటు వేస్తారా.. కళ్యాణ లక్ష్మి రూ. లక్ష 116 చెక్కు బిఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తే... కాంగ్రెస్ ప్రభుత్వం వాటితో పాటు తులం బంగారం ఇస్తానని చెప్పింది మీకు ఇచ్చినారా కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎలా ఓటు వేస్తారు. ఐదు సంవత్సరాల్లో నష్టపోయిన అభివృద్ధిని మళ్లీ మన ప్రభుత్వం వచ్చిన తర్వాత అభివృద్ధి చేసుకుందాం. రెండున్నర సంవత్సరాల్లో మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది. నగరంలో ప్రతి గల్లీలో ప్రతి రోడ్డు వేసింది బిఆర్ఎస్ ప్రభుత్వమే.. వాళ్లు ఒక్క రోడ్డు కూడా వేసింది లేదు. 34 వ డివిజన్ అభ్యర్థి నీతా అర్జున్ రాథోడ్ను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించండి. ఈ కార్యక్రమంలో ఎట్టం మహేష్, అరుణ్, అనిల్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి పట్టణంతో పాటు బిచ్కుందలో పోలీసుల భారీ 'ఫ్లాగ్ మార్చ్' - నిర్భయంగా ఓటు వేయండి!

**- నిష్పక్షపాత ఎన్నికలే ధ్యేయం: కామారెడ్డిలో పోలీసుల కట్టుదిట్టమైన భద్రత!**

**- ప్రచార గడువు ముగిసిన తర్వాత ప్రచారం నిషేధం - నిశ్శబ్ద కాలం తప్పక అమలు**

**- సమస్యాత్మక కేంద్రాల్లో సీసీ కెమెరాల ద్వారా పరిశీలన - ప్రలోభాలకు గురికావద్దు.. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు**

**- జిల్లా ఎస్పి యం రాజేష్ చంద్ర**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఆధ్వర్యంలో కామారెడ్డి పట్టణంలో అధికారులు, పోలీసు సిబ్బందితో కలిసి భారీ 'ఫ్లాగ్ మార్చ్' నిర్వహించారు. పట్టణంలోని శిశుమందిర్ స్కూల్ నుండి ప్రారంభమైన ఈ కవాతు న్యూ బస్ స్టాండ్, నిజాంసాగర్ రోడ్, బడా మసీద్, పాన్ చౌరస్తా, డెయిలీ మార్కెట్, బాంబే క్లాత్ స్టోర్, రైల్వే స్టేషన్ మరియు సిరిసిల్ల రోడ్డు మీదుగా రాజీవ్ పార్క్ వరకు కొనసాగింది. అదేవిధంగా, బాన్సువాడ డిఎస్పీ ఆధ్వర్యంలో బిచ్కుంద మండల కేంద్రంలో కూడా పోలీసు బలగాలతో భారీ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఎన్నికల వేళ ప్రజల్లో మరింత భద్రతాభావం పెంపొందించడం, నమ్మకాన్ని కలిగించడం మరియు పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉందనే సందేశాన్ని ఇవ్వడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలు చేపట్టినట్లు ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా



జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలు ఎలాంటి భయాందోళనలకు లోనుకాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్నికలు పూర్తిగా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించబడతాయని, ప్రజలు పోలీసు శాఖకు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతామని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం మరియు పోలీసులకు అందించే సహకారం అత్యంత కీలకమని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఎన్నికల నిబంధనల గురించి వివరిస్తూ, నేటి సాయంత్రం 5 గంటలతో ప్రచార గడువు ముగిసిందని ఆ తర్వాత అభ్యర్థులు లేదా మద్దతుదారులు ఎవరైనా ప్రచారం నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుంది . సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు కీలక ప్రాంతాలు నిరంతరం సీసీ కెమెరాల నిఘాలో ఉంటాయని, ప్రతి కదలికను కంట్రోల్ రూమ్ నుండి పర్యవేక్షిస్తామని ఎస్పీ పేర్కొన్నారు. ఏ చిన్న అవాంఛనీయ ఘటన జరగకుండా ముందస్తుగా అన్ని భద్రతా ఏర్పాట్లు పూర్తి చేశామని వెల్లడించారు. చివరగా, ఓటర్లు మద్యం, డబ్బు, బహుమతులు వంటి ఎలాంటి ప్రలోభాలకు గురికావద్దని, అటువంటి సమాచారం ఉంటే వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకు తెలియజేయాలని సూచించారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు లేదా అసత్య ప్రచారాలు చేయవద్దని, శాంతియుత ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని విజ్ఞప్తి చేశారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు ముగిసి, ఫలితాలు వెల్లడయ్యే వరకు పోలీసు యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉంటుందని జిల్లా ఎస్పీ ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ భారీ ఫ్లాగ్ మార్చ్లో అదనపు కలెక్టర్ విక్టర్, ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, మున్సిపల్ కమిషనర్, ఆర్డీఓ, ఎస్హెచ్ఓ నరహరి, రూరల్ సీఐ రామన్, వివిధ పోలీస్ స్టేషన్ల ఎస్సైలు మరియు రెవెన్యూ, పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు అదేవిధంగా, బిచ్కుందలో జరిగిన కవాతులో బాన్సువాడ డిఎస్పీ శ్రీ విట్టల్ రెడ్డి గారు, సబ్ డివిజన్ సీఐలు, ఎస్సైలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## పాఠశాలను సందర్శించిన అడిషనల్ కలెక్టర్

**సూర్య, తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ ప్రాథమిక పాఠశాలను సోమవారం అడిషనల్ కలెక్టర్ మరియు జిల్లా విద్యాధికారి కరీంనగర్ అశ్విని తానాజీ వాకడే సందర్శించారు. మూడవ తరగతి విద్యార్థుల ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ సామర్థ్యాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. విద్యార్థులు ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ సామర్థ్యాలు సాధించేటట్లు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాలలోని నాలుగవ తరగతి మరియు ఒకటవ తరగతి విద్యార్థులను తెలుగు విషయంలో పఠన నైపుణ్యాలను ప్రత్యక్షంగా



పరీక్షించారు. పాఠశాలలోని మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని పరిశీలించి, విద్యార్థులకు తప్పకుండా మెనూ ప్రకారం భోజనం అందించాలని ఆదేశించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో గల అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి వివిధ రికార్డులు, పిల్లల సామర్థ్యాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వి. శ్రీనివాస్, స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు వి. రవీందర్, సిపిడిఓ శ్రీలత పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఉత్సవానికి జీఎం మధుసూదన్ కి ఆహ్వానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామంలోని శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయంలో జరిగే మహాశివరాత్రి ఉత్సవానికి ఆర్జీ-3 జీఎం సుంకర మధుసూదన్ ని మర్యాదపూర్వకంగా కలవచర్ల సర్పంచ్, ఆలయ కమిటీ చైర్మన్ రేండ్ల శారదకుమారస్వామి ఆహ్వానించారు. అత్యంత భక్తి శ్రద్ధలతో ఆలయాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న సర్పంచ్, ఆలయ కమిటీ చైర్మన్ రేండ్ల శారద కుమారస్వామి ని జీఎం సుంకర మధుసూదన్ అభినందించారు.

## సామాజిక అంశాలపై జిల్లా పోలీస్ కళ బృందం ద్వారా ప్రజలకు అవగాహన

**సూర్య, రాయికల్**



జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశా ల మేరకు రాయికల్ పట్టణం లోని జిల్లా పరిషత్ స్కూల్ నందు పోలీస్ కళాబృందం వారు సైబర్ క్రైమ్, గంజాయి నిర్మూలన, షీ టీమ్, మానవ అక్రమ రవాణా, సైబర్ మోసాలు, నివారణ పై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన, కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాబృందం సభ్యులు పాటలు పాడుతూ ఈ మధ్యకాలం లో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోయి నట్టైతే 1930 నంబర్ కి పిర్యాదు చేయాలని, యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీపతి రాఘవులు, రవీందర్, అలీ, రాజా, గంగ జమున, సత్యనారాయణ, నాగరాజు, పద్మజ, తిరుమల, వనిత శ్రీకాంత్, గంగాధర్, పోలీస్ సిబ్బంది పూజిత, కమల్, రమేష్, సత్తన్న తదితరులు పాల్గొన్నారు.

## బంకర్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**-డైరెక్టర్ మోకాళ్ళ తిరుమలరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-2 డివిజన్ లోని సిహెచ్ పి లో నూతనంగా నిర్మిస్తున్న బంకర్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని డైరెక్టర్ (ఈఅండ్ఎం) మోకాళ్ళ తిరుమల రావు అన్నారు. ఆర్జీ-2 డివిజన్ సిహెచ్ పి లో డైరెక్టర్ (ఈఅండ్ఎం)మోకాళ్ళ తిరుమలరావు సోమవారం ఆర్జీ-2 జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య తో కలిసి నూతనంగా నిర్మిస్తున్న 5 ఏంటిపిఎ బంకర్లను, వాటికి సంబంధించిన ఫీడర్లను, బెల్ట్ ద్వారా బొగ్గు సరఫరా జరగడానికి నిర్మితమవుతున్న పనులను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్ లను జరుగుతున్న పనులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు సూచనలు చేసి త్వరితగతిన పనులు రక్షణతో పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం మాలోత్ రాముడు, ఎజిఎం(ఈఅండ్ఎం)సుజన్ మెహ్రా, సిహెచ్ పి ఇంజనీర్ శ్రీనివాస్, గబేలా, సివిల్ ఎస్ఈ బాలరాజు, వినాయక్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహ్మద్, జూనియర్ ఇన్ స్పెక్టర్ పిపి రాజయ్య, షిఫ్ట్ జమేదార్ శ్రీనివాస్, ఇంటెలిజెన్స్ గార్డ్ మహబూబ్ అలీ, పాల్గొన్నారు.